సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 16 జూలై 2024 పేజీలు 11

## ప్రజావాణిలో దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు

# ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రజా సమస్యల పరిష్కారంకోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 150 ఆర్జీలు రాగా, వాటిలో గృహ నిర్మాణ శాఖకు 122,పెన్షన్‌కోసం08,భూ సమస్యలకు సంబంధించినవి 09,ఇతర శాఖలకు సంబంధించినవి మరో 11 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఆర్జీలపై ప్రత్యేక దృష్టిని సారించి వెంటనే తగిన పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్,అదనపు కలెక్టరు వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు,పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను

# సత్వరమే పరిష్కరించాలి

### అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి అధికారులను కోరారు. సోమవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణిలో గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆమె తో పాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ కమిషనర్లు శ్రీవాస్తవ, సత్యనారాయణ, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సీసీపీ రాజేందప్రస్రాద్ నాయక్, అడిషనల్ సీసీపీ గంగాధర్ విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నళిని పద్మావతి మాట్లాడుతూ... గ్రేటర్ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేసినందున జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని, దీర్ఘకాలిక సమస్యల పై సంబంధిత విభాగాల అధికారులకు తెలియజేసి అది ఎప్పుడు పరిష్కారం అవుతుందో ఆర్జిదారుడికి తెలియజేయాలని ఆమె కోరారు. హెడ్ ఆఫీస్ లో ఈ సోమావారం మొత్తం 64 విన్నపాలు రాగా, టెలిఫోన్ ద్వారా మరో 8 విన్నపాలు వచ్చాయని తెలిపారు. మొత్తం వచ్చిన దరఖాస్తులలో 28 టౌన్ ప్లానింగ్, రెవెన్యూ 10, సి ఎం అండ్ హెచ్ ఓ 7, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ 5, అడ్మిన్ సెక్షన్ కు సంబంధించినవి 4, హైదరాబాద్ వాటర్ వర్క్స్ 2 విన్నపాలు వచ్చినట్లు, ప్రజల మిగతా 2లో

## రాజేంద్రనగర్‌లో

# భారీగా డ్రగ్స్ పట్టివేత



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : డ్రగ్స్ విక్రయ ముఠాను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేందన్రగర్ పోలీస్టేషన్ పరిధిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిని అరెస్టు చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డీసీపీ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. అరెస్టయిన మిగతా 2లో



# నాగోల్ ఎస్టీపీ ట్రయల్ రన్ ప్రారంభం

### ఈ నెలాఖరులోపు ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలన్న ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఈ నెలాఖరు లోపు నాగోల్ ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్టీపీ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ-2 లో నిర్మిస్తున్న నాగోల్ ఎస్టీపీని సోమవారం ఆయన సందర్శించారు. వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి పర్యటించి సీసీ రోడ్లు, లైటింగ్ పనుల్ని పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం సహా.. ముగింపు దశలో ఉన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి.. ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్టీపీ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో ల్యాండ్ స్కేపింగ్, పూల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి మొక్క నాటి నీళ్లు పోశారు. మిగతా 2లో



## నాగోల్ ఎస్టీపీ ట్రయల్ రన్ ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :**ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్–2 సుదర్శన్, సీజీఎం, జీఎం, ఎస్టీపీ ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ★ఎస్టీపీ ప్రాజెక్టు వివరాలు:★నగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. రోజూ ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా ఎస్టీపీల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3 ప్యాకేజీల్లో మొత్తం రూ.3866.41 కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్డీల సామర్థ్యం గల 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మించ తలపెట్టింది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలిపై పెట్టింది. కాగా వీటిని మొత్తం 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది. వీటి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పన్నమయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొ లి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టిస్తుంది. **★ప్యాకేజీల పరంగా వివరాలు:** ★1) ప్యాకేజీ–★ లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు. ★2) ప్యాకేజీ–★ లో రాజేంద్రనగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.13 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు. ★3) ప్యాకేజీ–★ లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు. **★వంద శాతం మురుగు శుద్ధి లక్ష్యంగా..** హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 11కేవీ శ్రీ హోమ్స్ కాలనీ ఫీడర్, ఏసీ టైర్ అండ్ మావిల్లాస్ ఫీడర్ లో హెచ్ఎండబ్ల్యూ రోడ్ వైడింగ్ వర్క్ కారణంగా శ్రీ హోమ్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, క్రాంతినగర్, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, మమతా హాస్పిటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు.

### లైసెన్స్ లేని డ్రైవింగ్ చట్టరీత్యా నేరం – జి. శంకర్ రాజు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ రోజు జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో సి.టి.సి. చెల్లాపూర్ పోలీస్ ట్రైనీ విద్యార్థులకు మరియు వారి సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరం, ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడువుతున్నారు , లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 300 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు మరియు –ప్రిన్సిపాల్ శ్రీ.బి.కిష్టయ్య, అదనపు డి.సి.పి., వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి, ఎ.సి.పి., ఎం.అచ్యుతరావు, ఆర్.ఐ. మరియు ఆర్.ఎస్.ఐ. దేవేందర్ రెడ్డి, జి. శరవాణి సీటీసీ చెల్లాపూర్ వారి సిబ్బంది పాల్గొన్నారు

## రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ యొక్క యూనిట్ ప్రభుత్వంచే పయనీర్ యూనిట్‌గా గుర్తింపు

Rathi Steel And Power Ltd
Building Infrastructure for the Nation
Since 1972

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వైర్ రాడ్లు, బిల్లెట్లు, ఫ్లాట్లు వంటి స్టెయిన్లెస్ స్టీల్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉన్న రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్, ఘజియాబాద్లోని కంపెనీ స్టీల్ మెల్టింగ్ యూనిట్ను పారిశ్రామిక మరియు సేవా రంగ పెట్టుబడి విధానం కింద పయనీర్ యూనిట్గా ప్రకటించినట్లు ప్రకటించింది. 2004 ప్రభుత్వం. ఉత్తరప్రదేశ్ మరియు దాని ప్రకారం రూ. ప్రభుత్వం నుండి 4.72 కోట్లు విద్యుత్ సుంకం మినహాయింపు వాదనకు మద్దతుగా ప్రభుత్వం పన్ను రాబడి పొందిందని తెలిపారు.అంతకుముందు, కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంలో నక్షత్ర ఆదాయాలను నివేదించింది. స్టెయిన్లెస్ స్టీల్ ఉత్పత్తులపై దృష్టి సారించి, లీన్ ఖర్చు–నిర్మాణాన్ని కొనసాగిస్తూ సామర్థ్యం మరియు వినియోగ స్థాయిలను పెంచడానికి కంపెనీ తన ప్రణాళికను కూడా ప్రకటించింది. ఫండ్ రైజ్ మరియు డెట్ రిజల్యూషన్ బ్యాలెన్స్ షీట్ను బలోపేతం చేసింది మరియు మార్కెట్లో వృద్ధికి హెడ్రూమ్ను ప్రభావితం చేయడానికి కంపెనీని నిలబెట్టింది – రాఠీ సుదీర్ఘ స్టెయిన్లెస్ స్టీల్ కోసం ఉత్తర భారతదేశంలో గణనీయమైన మార్కెట్ వాటాను కలిగి ఉంది.

### ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి :**నుండి వచ్చిన విన్నపాలను పరిష్కారం కోసం సంభందిత విభాగాల అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి తెలిపారు. టెలిఫోన్ ద్వారా 8 ఫిర్యాదులు రాగా వాటిని నోట్ చేసుకొని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కార వివరాలు పంపించాలని అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. వీటిలో బస్తీ దవాఖానా, ఫుట్ పాత్ ఆక్రమణ, ఇంటి ముందు విగ్రహం ఏర్పాటు, వీధి కుక్కల సమస్యల పై వచ్చిన విన్నపాలను సంబంధిత అధికారులకు సిఫార్సు చేసినట్లు అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.జోన్లలో మొత్తం 102 దరఖాస్తులు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో అత్యధికంగా 73 దరఖాస్తులు వచ్చాయి. అదే విధంగా శేరిలింగంపల్లి 15, చార్మినార్ 5, ఎల్ బి నగర్ 3, ఖైరతాబాద్ జూన్ లో 1 మాత్రమే విన్నపాలు వచ్చాయి. ఈ ప్రజావాణి లో సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, హెల్త్ జాయింట్ కమిషనర్ శైలజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ సి ఈ కె.ఎస్.రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శంకరయ్య, హౌసింగ్ ఎస్ ఈ విద్యాసాగర్ అడ్మిన్ ఏ ఎం సి శారద, పర్యవేక్షకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్ర నగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొదటి పేజి తరువాయి :**వారిలో ఇద్దరు నైజీరియన్లు కూడా ఉన్నట్లు తెలిపారు. రూ.35 లక్షల విలువైన 199 గ్రాముల కొకైన్తోపాటు, రెండు పాస్పోర్టులు, 10 ఫోన్లు, 2 బైకులను సీజ్ చేశామన్నారు. నిందితులను ఒనౌహ్ బ్లెస్సింగ్, అజీజ్ నోహీం, వెంక గౌతమ్, వరుణ్ కుమార్, మహ్మద్ షరీఫ్లుగా గుర్తించారు. పరారీలో ఉన్న ఇద్దరి గురించి సమాచారం ఇస్తే రూ.2 లక్షల రివార్డు ఇస్తామని డీసీపీ ప్రకటించారు. ఈ ముఠాలో 13 మంది సభ్యులు ఉన్నట్లు అనుమానిస్తున్నామన్నారు. నిందితులను ఒనౌహ్ బ్లెస్సింగ్, అజీజ్ నోహీం, వెంక గౌతమ్, వరుణ్ కుమార్, మహ్మద్ షరీఫ్లుగా గుర్తించారు. పరారీలో ఉన్న ఇద్దరి గురించి సమాచారం ఇస్తే రూ.2 లక్షల రివార్డు ఇస్తామని డీసీపీ ప్రకటించారు. అనౌహ్ బ్లెస్సింగ్ ఇక్కడికి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తుంది. ఇప్పటి వరకు ఆమె 20సార్లు నైజీరియా నుంచి హైదరాబాద్కు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు గుర్తించాం. ఆమె దగ్గర 13 మంది డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు గుర్తించాం. వారిలో ఆరుగురికి కొకైన్ టెస్టులో పాజిటివ్ వచ్చింది. వీరిపైనా కేసులు నమోదు చేశాం. పాజిటివ్గా తేలిన వారిలో అమన్ ప్రీత్సింగ్, అంకిత్, ప్రసాద్, నిఖిల్ తదితరులు ఉన్నారు అని డీసీపీ వివరించారు.

### ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్‌కు ఆహ్వానం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఈనెల 23 న (మంగళవారం)గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే గోల్కొండ కోట ఎల్లమ్మ తల్లి కల్లు–ఘటం సాక బోనం వేడుకలకు తెలంగాణ రాష్ట్ర బి.సి.విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ ని గౌడ నేతలు ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బోనాల గోడ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గౌడ నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ ,సీనియర్ జర్నలిస్ట్ కొల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ఆలె నగేష్ ఆకస్మిక మరణం పట్ల న్యాయవాదుల సంతాపం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సీనియర్ న్యయవాది, మాజీ కేంద్ర మంత్రి అలె నరేంద్ర సోదరులు అలె నగేష్ అనారోగ్య కారణాల మూలంగా ఆదివారం పరమపందించారు. గౌలిపుర లోని అయన స్వగృహం మందు ఆయన భౌతికకాయాన్ని పలువురు న్యాయవాదులు సందర్శించి నివాళులర్పించారు. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ మరియు న్యాయవాది అయిన రామచంద్ర రావు ఆయన భౌతికకాయాన్ని పలువురు న్యాయవాదుల తో కలిసి సందర్శించి నివాళులర్పించారు . నివాళులు అర్పించిన వారిలో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ వర్ధన్ రెడ్డి , మాజీ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి .వెంకటేశ్వర్లు (డి.వి) , మాజీ క్రీడా కార్యదర్శి కురువా చంద్ర శేఖర్ , నాగేష్ , అనీల్ కుమార్ తదితరులు ఉన్నారు .

## నీలం నాటకం ప్రదర్శన



ముషీరాబాద్/ర వీంద్ర భారతి మేజర్ న్యూస్: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు నీలం థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నీలం నాటకం నందమూరి తారక రామారావు ఆడిటోరియం, నాంపల్లి లో అద్భుతంగాప్రదర్శించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా మామిడి హరికృష్ణ, ఆత్మీయ అతిథులు రచయిత నటుడు డా మల్లేష్ బాలస్ట్, నటుడు దర్శకుడు ధనరాజ్,మరియు రచయిత దర్శకుడు నటుడు అజయ్ మంకెనపల్లి, కార్యక్రమంలో పాల్గొన్నారు, నాటకం అద్భుతంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని నాటకాలు వేయాలని, నీలం నాటకం సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించారని మల్లేష్ బలస్ట్ అన్నారు, అజయ్ మంకే నపల్లి మాట్లాడుతూ ఈ నాటకాలు నటించినటువంటి నటినట్లు అందరికీ అభినందనలు తెలువుతూ భవిష్యత్తులో మరిన్ని మంచి నాటకాలు చేయాలని అలాగే కళాకారులని బాగా పాత్రలో జీవించి నటించరు అని అభినందించారు, నీలం నాటకం డైరెక్టర్ మాట్లాడుతూ ఈ నాటకం సమాజంలో జరుగుతున్నటువంటి, కొన్ని సంఘటనలను ఆధారంగా తీసుకొని రాయడం జరిగిందని అన్నారు ఈ నాటకంలో నటించినటువంటి నాటినటుల అందరికీ అభినందనలు తెలిపారు, మా నాటకానికి సహకరించిన డాక్టర్ మామిడి హరికృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అలాగే రానున్న రోజుల్లో మిగతా హరివిల్లులో రంగులను ప్రదర్శిస్తాఅని, అన్నారు

## సకలాభీష్ట ప్రదాయని అమ్మవారు

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సకలాభీష్ట ప్రదాయని అయినా అమ్మవారు సర్వ మానవాళి కోరికలు తీరుస్తూ, ఎల్లవేళలా ప్రజలందరినీ చల్లగా చూస్తూ రక్షిస్తుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆషాడ మాస వారాహి నవరాత్రులలో భాగంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం చివరి రోజుగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని వారాహి అమ్మవారి అనుగ్రహం పొంది నవ రాతలను ఎలాంటి ఆటంకం లేకుండా విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సృష్టి, స్థితి, లయ కారిణిగా ప్రాకృతిక చైతన్య స్వరూపమైన అమ్మవారి ఆరాధనాతో మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు. నిశ్చల భక్తి చిత్తంతో అమ్మవారిని కొలిస్తే అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు.

# వీళ్లైతే ఒక్క కప్పు కాఫీ...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఎప్పుడూ బిజీగా ఉండే,మౌనంగా ఉండే గ్రంథాలయ ఉద్యోగులు రాష్ట్ర పౌరగ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రియాజ్ ప్రమాణస్వీకారం అనంతరం స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో ఆటవిడుపుగా ఇలా ఒక్క కప్పు కాఫీతో గ్రంథాలయ ఉద్యోగులు సందడిచేసారు! –ముషీరాబాద్, మేజర్‌న్యూస్

# నాన్నకు ప్రేమతో...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లికి చెందిన నూనె సతీశ్‌యాదవ్(జర్నలిస్టు)తన నాన్నపై 'ఆకాశమంత౹ప్రేమ చూపాడు. గత సంవత్సరం తన నాన్న కిందపడి కాలుకు దెబ్బతగిలింది. డాక్టర్లు ఆపరేషన్ రిస్కఅన్నా చేయించాడు. జీవనప్రస్థానంలో చివరి వరకు తన తండ్రి ఆనందంగా ఉండాలని కోరుకుంటూ పలు పుణ్యక్షేత్రాలను దర్శింపచేయడమే గాక విమానం ఎక్కించి తన తండ్రిని ఆనందింపచేయాలనే ఆలోచనతో గోవా టూర్ కోసం తండ్రిని విమానం ఎక్కించి ఆనందింపచేసాడు.నాన్నాకు ప్రేమతో ఓ కుమారుడు ఇలా చేయడం ఈ రోజుల్లో అరుదైన విషయమం కదా!

# నోటు పుస్తకాల పంపిణీ



విద్యానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీఆకాంక్ష చారిటుల్ ట్రస్టు నోటుపుస్తకాలను పంపిణి చేసింది. ఈమేరకు ట్రస్టు అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి ఓ ప్రకటనలోతెలిపారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బోనాల సంబరాలు..




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల ఉత్సవాలు రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి.డీవీ ప్రదీప్‌కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు రాగిణి సినీనటి,అనుప్రసాద్,పద్మజవిశ్వాస్,సహస్ర,తులసీ క్రిష్ణ అతిథులుగా హాజరయ్యారు. నృత్యగురువులు–డా.విమలనీలం, పి.హర్షిత నాగిని, ,కే.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.రమేశ్,అగ్గినాగేశ్,శ్రీనివాస్‌రెడ్డి,వరలక్ష్మి, ,వినుత,సుప్రియ, పెండెం నాగశ్రీ,జ్యోతి,,వి.దివ్యసుహాసిని,డి.ఆశ జ్యోతి,సీహెచ్ అక్షిమిత, ,రూపనాగతేజస్విని ల శిష్యబృందం తమ నృత్యాలతో సందడి చేసారు. ఈ కార్యక్రమాన్ని విజయ మాధవి కిశోర్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పోటీ తత్వంతో సాహిత్య వికాసం

★ ఉత్తమ గ్రంథ పురస్కార ప్రదానోత్సవంలోఎల్లూరి శివారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రచయితల్లో పోటీ తత్వం వల్ల సాహిత్య వికాసానికి మేలు జరుగుతుందని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు.పోటీలో గెలుపు ఒక పుస్తకానికే అయినా మిగతా పుస్తకాలను తక్కువ గా చూడనవసరం లేదని అన్నారు.పోటీ తత్వంతో సృజన శక్తిని పెంపొందించుకుంటూ ముందుకు సాగితే ఒకనాడు తప్పక బహుమతి మాత్రమే కాక పాఠకుల్లో ఆదరణ పెరుగుతుందని తెలిపారు.2024 సంవత్సరానికి సారస్వత పరిషత్తువివిధ సాహిత్య ప్రక్రియల్లోనిర్వహించిన పోటీలో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన ఉత్తమ గ్రంథాలకు సోమవారం పరిషత్తు లోని డాక్టర్ దేవులపల్లి రామారావు కళామందిరం లో జరిగిన కార్యక్రమంలోఆయన పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తో కలిసి పురస్కారాలు ప్రదానం చేశారు.పురస్కారాలు పొందిన గ్రంథాల ప్రమాణాలు చూస్తుంటే తెలంగాణసృజనాత్మక ప్రతిభ ఉన్నత స్థాయిలో ఉన్నట్లు తెలుస్తుందని శివారెడ్డి తెలిపారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ2022, 2023 సంవత్సరాల్లో మొదటిసారిగా వెలువడిన గ్రంథాలను పోటీకి స్వీకరించామని, ఒక్కో ప్రక్రియలో ముగ్గురు న్యాయ నిర్ణేతలు పుస్తకాలను పరిశీలించి వేసిన మార్కుల ఆధారంగా పురస్కారాలు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఉత్తమ గ్రంథాల రచయితలకు పురస్కారాలతో పాటు సాహిత్యరంగానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రముఖులకు వరిష్ట పురస్కారాలను అందిస్తున్నామని వివరించారు.2024 సంవత్సరానికి పద్య/ గేయ ప్రక్రియలో 'రామాయణోపనిషత్తు' ను రచించిన బాబు దేవీ దాసశర్మకు, వచన కవితా ప్రక్రియలో 'అద్దం నా చిరునామా కాదు' కవయిత్రి తోట నిర్మలారాణి కి,కథ ల్లో'కండీషన్స్ అప్లయ్' రచయిత డా.పసునూరి రవీందర్ కు,నవలా ప్రక్రియలో 'మత్తడి దునికిన కోవుల నీళ్ళు' రచయిత డా.వెన్నం ఉపేందర్ కు,సాహిత్యవిమర్శ ప్రక్రియలో'తెలంగాణ కవి ముద్ర'రచయిత బండారి రాజ్ కుమార్ కు,ఇతర గ్రంథాల విభాగంలో'రచ్చబండ ఇతర నాటికలు' రచయిత రావుల పుల్లాచారికి 20 వేల రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు.'స్వేచ్ఛకు సంకెళ్లు' అనే గ్రంథానికి ఈసారి యువ పురస్కారం లభించింది. రచయిత పోలీస్ ఉమేష్ కు పదివేల రూపాయల నగదు పురస్కారం అందించారు.ప్రముఖ సాహితీవేత్తలు డా.శ్రీరంగాచార్య, జింబో(మంగారి రాజేందర్),బి మురళీధర్ లకు వరిష్ఠ పురస్కారాలు ప్రదానం చేశారు. 20 వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక,శాలువాతో సత్కరించారు. పురస్కార గ్రహీతలు స్పందన తెలియజేశారు. పరిషత్తు కార్యవర్గ సభ్యుడు ఆర్. రామ్మూర్తి పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు.

## సిఐయస్సిఈ ఏపి, తెలంగాణా ప్రాంతీయ కబడ్డీ టోర్నమెంట్ (బాలికల) ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్: జాన్సన్ గ్రామర్ స్కూల్, కుంట్లూరు ఆధ్వర్యంలో జూలై 15, 2024న సిఐయస్సిఈ ఏపి మరియు తెలంగాణా ప్రాంతీయ బాలికల కబడ్డీ టోర్నమెంట్ (14, 17 మరియు 19 సంవత్సరాల లోపు బాలికల) ప్రారంభం అయ్యింది. జాన్సన్ గ్రామర్ స్కూల్, కుంట్లూరు ఈ రెండురోజుల (జులై 15 మరియు 16) ప్రాంతీయ కబడ్డీ టోర్నమెంట్ (బాలికల) ఆతిథ్యం ఇచ్చి విశిష్ట గౌరవాన్ని పొందింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వివిధ సిఐయస్సిఈ పాఠశాలల నుండి 350 మంది విద్యార్థినులు ఈ పోటిలో పాల్గొంటున్నారు. రేపటితో ఈ టోర్నమెంట్ ముగుస్తుంది. ఆహ్లాదకరంగా ప్రారంభమైన ఈ వేడుకలను పూజ్య స్థాపకుడు స్వర్గీయ ఎస్ఆర్ఎన్ ముదిరాజ్ కి పూలమాలలు వేసి నివాళులర్పించిన తరువాత లాంఛనప్రాయమైన జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.స్కూలు స్థాయిలోనే బాలురతో పాటు బాలికలను కూడా క్రీడాల్లో భాగము చేయాలన్న ఉద్దేష్యంతో ఈ బాలికల కబడ్డి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు, కుంట్లూరు మరియు ఎల్ బి నగర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్. బి. మల్లికార్జున్ రావు తెలిపారు. ముఖ్యంగా కబడ్డి లాంటి క్రీడాల ద్వారా చురుకుదనము మరియు శరీరిక పటుత్వము వస్తుందని, ఇది పెరుగుతున్న బాల బాలికలకు ఎంతో అవసరమని మల్లికార్జున్ రావు అన్నారు. ఏపి మరియు తెలంగాణా ప్రాంతీయ బాలికల కబడ్డీ టోర్నమెంట్ కు ఆతిథ్యం ఇచ్చినందుకు ఆనందంగా ఉన్నదని ఆయన అన్నారు.ఈ గ్రాండ్ ఈవెంట్కు కుంట్లూరు మరియు ఎల్ బి నగర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్. బి. మల్లికార్జున్ రావు హాజరైనారు. ముఖ్య అతిథిగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, గౌరవ అతిథిగా ఏపి మరియు తెలంగాణ రీజియన్ ప్రెసిడెంట్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జాయింట్ కోఆర్డినేటర్ మరియు హబ్సిగూడలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ టి. అనిల్ ఇజ్రాయెల్, రంగారెడ్డి కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ రవి కుమార్, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం

★కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : కాటమయ్య రక్షక కవచాలను పంపిణీ చేసి గౌడలకు పునర్జన్మను కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌడ జాతి రుణపడి ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రామన్ గౌడ్ పేర్కొన్నారు. గౌడ్ ల గుండె ధైర్యంగా కాంగ్రెస్ పార్టీ నీ తాము బాధిస్తున్నామని అన్నారు. గౌడ జాతి సంక్షేమం కోసం పెండింగ్ లో ఉన్న 7.90 కోట్ల నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి తమ గుండెల్లో నిలిచిపోయాడని అన్నారు. గౌడ కులానికి చెందిన పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ప్రధాన శాఖకు మంత్రిగా, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జిగా నియమించి తమ కులానికి అగ్ర పీఠాన్ని అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం వంటే తాము నిలుస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గౌడ్ లను అడుగడుగున మోసం చేసిందని తెలిపారు . రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో గౌడ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. కాటమయ్య రక్షక కవచారులను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా రామన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సైనికులనుకులను ప్రభుత్వం ఆదుకుంటుందా : అమ్మిక రంగయ్య గౌడ్

సైఫాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో మాజీ సైనికులకు, అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ ఎలాంటి పునరావాస సంక్షేమ ఫలాలు అందించడంలో గత సంవత్స రాలనుండి తమ పయిన సీత కన్నువేశాసని, తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, అమ్మిక రంగగయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి సంఘం ప్రతినిధులతో కలిసి తమ న్యాయ మయిన డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. మాజీ సైనికుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు దొరక్క, బ్యాంకుల నుండి రుణాలు దొరకక, కుటుంబాల తో నివసించేందుకు ఇళ్ల స్థలాలు దొరకక,విపరీతమయిన క్షోభ అనుభవిస్తున్నామని రంగగయ్య నిట్టూర్చారు మాకు అంటూ ఏ రాష్ట్ర ప్రభుత్వం మా బాధ్యతలు తీసుకోలేదని నిట్టు ర్చారు తాము ఏ మంత్రికి చెప్పకపోవడం వల్ల మమ్మల్ని పట్టించుకుండే వాళ్లే లేకపోవడం మా దురదృష్టం అని ముఖ్యమంత్రి కి అని విజ్ఞప్తి చేశారు. మరొక మారు తెలంగాణ మాజీ సైనికులు ప్రార్థిస్తున్నాం,

IN THE COURT OF THE
HON'BLEVthJUNIORCIVIL JUDGE,
MEDCHAL/MALKAJGIRI DISTRICT.
AT:L.B.NAGAR
I.A. No. of 2024
In
O.S. No. 1314 OF 2022

Between:
Smt.Muthyamgari Laxmi and others,
…Petitioner/Plaintiff
AND
Sri.MuthyamgariKistaiah and Others
…Respondent/Defendant

NOTICE

That the above named plaintiff/Petitioner has filed aSuit for Declaration to Declare the Award in PLC. passed by Lok Adalat, R.R. District as null and void and not binding on the plaintiffs and to stop the allotment of Developed land in favor of Defendants, in lieu of land acquisition in respect of land bearing Sy.Nos. 195, 196, 256 and 257 total adm. Ac.01.36guntas situated at Uppal BhagathVillage, Uppal Mandal, Malkajgiri. District, the defendant no. some of the defendant was already intermentioned and subsequent sale deeds as null and voidagainst the defendants bearing no.D.9, D10, D14 and If any persons/has/have any objection/claim/right of whatsoever nature in this regard the same shall be brought to the notice of the undersigned/ Hon'blevthjunior Civil Judge, Malkajgir District Courts, by making appearance on or before 19-07-2024 at 10-30 AM otherwise it will be treated that, there are no claims of whatsoever nature and the matter will be heard and appropriate orders will be passed, and the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
O/o.Naglaxmi Nilayam,
H.no.9-30/1/A, Bharathnagar Uppal,
Hyderabad.39.
Phone no:9849617108.

# కుల వృత్తి దారులు విశ్వకర్మల సమ్యలను పరిష్కరించండి

● విశ్వకర్మ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు – వృత్తి కళాకారులకు పెన్షన్ ● విశ్వకర్మ చేతి వృత్తి దారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణకు కృషి చేయండి ● పార్లమెంట్ సభ్యులు ఈటెలకు విన్నవించుకున్న విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు ● వినతి పత్రం అందజేసిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో 25 లక్షలకు పైగా ఉన్న విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులు అనాదిగా గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తులు జీవనాధారంగా పని చేసేవారని అలాంటి విశ్వకర్మలు నేడు వృత్తి కనుమరుగు కావడంతో వృత్తి దారులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని విశ్వకర్మల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేయాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రతినిధులు మాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌కు విన్నవించుకున్నారు. ఈ మేరకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సంఘం ప్రతినిదులతో కలిసి విశ్వకర్మల సమస్యల పరిష్కారం కోరుతు ఎంపి ఈటెలకు వినతి పత్రం అందజేశారు. వనస్థలిపురం కర్నాటి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఎంపి ఈటెల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని విశ్వకర్మల సమస్యలను వివరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తమ బతుకులు మారుతాయని తమకు న్యాయం జరుగుతుందని ఆశించి భంగపడ్డామని, రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పై బడినా తమ బతుకుల్లో మార్పు రాలేదని కుల వృత్తి కరువై బతుకు భారంగా గడుపుతున్నామని వారు ఎంపికి వివరించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో సమాజానికి కావాల్సిన పనిముట్లను గృహ నిర్మాణం, రైతు పనిముట్లు, వంటింటి సామాగ్రి, బంగారు ఆభరణాలు, దేవుడి విగ్రహాలు, దేవాయాల తాయారీ నిర్మాణం పనులు చేస్తు స్వయం ఉపాధిని పొందుతూ కమ్మరి, వడ్రండి, కంచరి, కంసాలి, శిల్పి, వంటి పేర్లతో పిలుచుకున్న తామంతా దేశ స్వాతంత్ర్యానికి ముందు నుండి నేటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విశ్వకర్మల సంక్షేమం అభివృద్ధి కోసం ఎటువంటి ప్రత్యేక పతకాలను అమలు చేయలేదని, రాష్ట్రం వచ్చి పదేళ్లు దాటుతున్న తమకు న్యాయం జరగలేదని వారు ఎంపికి వివరించారు. విశ్వకర్మల సంక్షేమం కోసం విశ్వకర్మ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి ప్రతి సంవత్సరం వేయి కోట్ల రూపాయల బడ్జెట్ కెటాయింపు చేసి ఖర్చు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు పెన్షన్ 5 వేల రూపాయలు అందజేయాలని, విశ్వకర్మ చేతి వృత్తిదారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ, ఉపాధి కల్పించి మార్కెట సౌకర్యం కల్పించాలని, బ్యాంక్ ష్యూరిటీ లేకుండా కనీసం 25 లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని, విశ్వకర్మ సహకార సంఘాల ను ఏర్పాటు చేయాలని, విశ్వకర్మలకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు అందజేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈ సందర్భంగా విశ్వకర్మ నాయకులు ఎంపి ఈటెల రాజేందర్‌కు అందజేసి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉద్యమ నేత ఎంపి ఈటెల రాజేందర్‌కు విశ్వకర్మల న్యాయమైన సమస్యల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కౌలె జగన్నాదం తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అద్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళిధరాచారి, కనపర్తి లక్ష్మయ్య, పట్నాల సావిత్రి తదితరులు ఉన్నారు.

# దోమలు పెరిగితే ప్రాణాంతక జ్వరాలు వ్యాపిస్తాయి

## - దోమల పెరుగుదలపై జిహెచ్ఎంసి అవగాహన కార్యక్రమాలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు దోమల వల్ల వచ్చే ప్రాణాంతక జ్వరాల పై జిహెచ్ఎంసి సిబ్బంది అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో ని దివ్య జ్యోతి పాఠశాలలో ఏఎంఓహెచ్ డా. హేమలత సూచన మేరకు మలేరియా సిబ్బంది, సానిటరీ సిబ్బంది పిల్లలకు దోమలపై అవగాహన కల్పించారు. పూల కుండీలు, నీరు నిలిచే ప్రాంతా లలో దోమలు గుడ్లు పెడతాయని చెప్పారు. ఈ గుడ్ల నుంచి దోమలు బయటకు వచ్చి మనుషలను కుట్టినప్పుడు ప్రాణాంతక జ్వరాలు సంభవించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇండ్లలో ఖాళీ ప్రదేశాలలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు వారు సమాధానాలు చెప్పారు. ప్రతి ఇంటిలో జిహెచ్ఎంసి వారు అందించే దోమల మందులు పిచికారి చేయించుకోవాలని



విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఉద్యోగులు సోమయ్య ,శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# లొద్ది మల్లయ్య జాతరపై నిషేధాన్ని వెంటనే ఎత్తి వేయాలి

## విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి రావినూతుల శశిధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజు నుండి 3 రోజుల పాటు జరిగే లొద్దిమల్లయ్య జాతరలో వేలాదిగా ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని, ఈ సంవత్సరం తొలి ఏకాదశి జూలై 17న స్వామి వారి జాతరకు ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు దానికి విరుద్దంగా ఈ సంవత్సరం లొద్ది మల్లయ్య జాతరను నిలిపి వేస్తున్నట్లు, భక్తులు దర్శనానికి వస్తే అటవీ చట్టాల ప్రకారం శిక్షిస్తామని, భక్తులు వచ్చే వాహనాలు సీజ్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వ అటవీ శాఖ అచ్చంపేట్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పత్రికా ప్రకటన చేయడాన్ని విశ్వ హిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని, ఇది హిందువుల విశ్వాసాలను గాయపరిచి అవమానించే చర్యగా హిందువుల ప్రాథమిక హక్కులు కాలరాసే దుశ్చర్యగా విహెచ్‌పి తెలియజేస్తుందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి డా. రావినూతుల శశిధర్ తెలిపారు. టూరిజం ప్యాకేజీల పేరుతో సంవత్సరం మొత్తం విహార యాత్రలకు టూరిస్టులను అనుమతిస్తున్నపుడు రాని ఇబ్బందులు సంవత్సరంలో మూడు రోజులు భక్తులు సందర్శిస్తే పులులకు ఏమి ఇబ్బంది వస్తుందని విహెచ్‌పి ప్రశ్నిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమయంలో జాతర సాగుతుందని, పులుల సంతానోత్పత్తిపై జాతర కారణంగా ఎలాంటి ప్రభావం పడదని పెరుగుతున్న పులుల సంఖ్య స్పష్టం చేస్తుంటే, ఇపుడుఅధికారులకు ఎందుకు రూల్స్ గుర్తుకొస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ విషయంపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి, అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే భక్తుకలకు జాతర ఏర్పాట్లు చేయాలని, హిందూ వ్యతిరేక ఎజెండా అమలు చేస్తున్న అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ అదికారి పై చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి డిమాండ్ చేస్తుందని రావినూతుల పేర్కొన్నారు. అచ్చంపేట అటవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి వెల్లే భక్తులకు అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులు సృష్టిస్తున్న విషయాన్ని కూడా అధికారులు సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి కోరుతుందన్నారు. అటవీ శాఖ అధికారులను అడ్డుపెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం లోది మల్లయ్య జాతరపై నిషేదం విధిస్తే భక్తులతో కలిసి విహెచ్‌పి ప్రత్యక్ష ఆంధోళనకు దిగుతుందని ఈ సందర్భంగా డా. రావినూతుల హెచ్చరించారు.

# బర్కత్‌పురా శ్రీచైతన్యలో బిఎస్ రావు వర్ధంతి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బర్కత్‌పురాలోని శ్రీచైతన్య పాఠశాలలో శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ డా. బిఎస్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట శాసన సభ్యులు కాలేరు వెంకటేశ్ హాజరై డా. బిఎస్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బిఎస్ రావు శ్రీచైతన్య విద్యా సంస్థల పురోభివృద్ధికి అవిరళ కృషి చేసిన మహనీయులని కొనియాడారు. వారి స్మృతికి చిహ్నంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎజిఎం అలీ మాట్లాడుతూ డా.బిఎస్ రావు విద్యారంగ ఉన్నతికి ఎనలేని కృషి చేశారని, విద్యార్థులకు, ఉద్యోగులకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. ప్రిన్సిపాల్ ధనలక్ష్మి మాట్లాడుతూ నేడు శ్రీచైతన్య విద్యా సంస్థలు ఆసియా ఖండంలోనే అగ్రస్థానంలో నిలిచాయంటే డా.బిఎస్ రావు శ్రమ, అకుంఠిత దీక్షలే కారణమని, వారి బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, సి బ్యాచ్ ఇన్‌చార్జి గాయత్రి, అధ్యాపక బృందం పాల్గొని డా.బిఎస్ రావు సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు.



# ఘనంగా బండి రమేష్ పుట్టిన రోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ వార్డు కార్యాలయంలో సీనియర్ నాయకుడు సుంకన్న ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించి, భారీకేక్ కట్చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారావు, వెంకటేష్, రాము, భాగ్యమ్మ, సురేందర్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ లద్దిపీర్ల నరసింహ గౌడ్ దశదిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంతి నాగరాజు, గాలి అనిల్ కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడానికి కృషి

## -ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ ఆలీ షబ్బీర్



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి ఆమాశాలను మెరుగు పర్చుడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతోందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ అలీ పస్బీర్ అన్నారు. సోమవారం లిప్రపంచ యువజన వైపుణ్య దినోత్సవ వేడుకలులి నగరంలోని బంజారాహిల్స్ లోని సేవాలాల్ బంజారాభవన్లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహ్మద్ ఆలీ షబ్బీర్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. సెట్విన్ ఎండి కె.వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెట్విన్, పర్యావరణ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను అతిథులు తిలకించారు. సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. యువత సంస్కృతిని ప్రతిబింబించడానికి కృషి చేయడానికి తోడుగా క్రీడలు ఇత. ఇతర రంగాలలో దృష్టిని సారిస్తే ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉత్తమమైన అవకాశాలను అందించడానికి ముందుకు సాగుతోందన్నారు. శాసనసభమండలి సభ్యురాలు సురభివాణి దేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఆధునాతన కోర్సులను ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. రాష్ట్ర యువజనసర్వీసులు, చర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్ మాట్లాడుతూ యువతీ యువకుల్లో నైపుణ్యత పెంచుకోవడానికి సెట్విన్ లాంటి సంస్థలు దోహదం చేస్తాయన్నారు. నాణ్యమైన శిక్షణ అందించి వందలాది మంది నిరుద్యోగయువతీ యువకులు జీవితంలో. స్థిరపడేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ మీర్ రెహ్మత్ అలీ బేగ్ ఖాద్రి మాట్లాడుతూ సెట్విన్కు ఎంతో చరిత్ర ఉందని, పాతబస్తీలో ఈ సంస్థను నాటి ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి యువతీ యువకుల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయడం విశేషమన్నారు. వీటి ద్వారా యువత అన్నిరంగాల్లో ముందుకు సాగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె. శివరాంరెడ్డి మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుచుకుంటూ అందివచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలన్నారు. సెట్విన్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. ఈ ఉ త్సవాలను పురస్కరించుకుని తెలంగాణ చేనేత వస్త్రాలు పోదంపల్లి, గద్వాల్, నారాయణపేట, గొల్లబామ చీరలను ఉపయోగించి సెట్విన్ కు చెందిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు సంప్రదాయ ఫ్యాషన్ షోతో పాటు సంస్థ బ్యూటీషియన్ విద్యార్థులచే బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో కూడా అద్భుతంగా సాగింది. ఈ సందర్భంగా సంస్థ నూతనంగా చేపట్టబోయే కొత్తకోర్సులను, ఆన్లైన్ తరగతులకు సంబంధించి రూపొందించిన వెబ్ పోర్టల్ ను ప్రారంభించారు. ఆనంతరం వివిధ కోర్సులలో శిక్షణ పొందిన ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథులు సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్ బాబు, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్ రెడ్డి జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి పాల్గొన్నారు.

# వీధి కుక్కలను నియంత్రించండి

## - ఫ్యామిలీ ప్లానింగ్ నిర్వహించామంటున్నా సిబ్బంది
## - గణనీయంగా పెరిగిన కుక్కల సంఖ్య



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో కుక్కలను నియంత్రించి, మనుషులను వాటినుండి రక్షించాలనీ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటోళ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లో ఆల్వాల్ ఉప కమిషనర్ కు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఆల్వాల్ సర్కిల్ లో విచ్చలవిడిగా వీధి కక్కల విహారం. రాత్రివేలల్లో, పగలు, ఉదయం అనే తేడా లేకుండా గుంపులు గుంపులుగా కుక్కలు విధుల్లో తిరుగుతూ పాఠశాల లకు వెళ్లే పిల్లలను వృద్ధులను,ఒక్కోసారి వయసుతో సంబంధం లేకుండా ఎవరిని పడితే వారిని గుంపుగా దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఇలా కుక్కలు దాడి చెయ్యడం వల్ల, రేబిస్ లాంటి వ్యాధిన పడటమే కాక ప్రాణాలు కుడా పోతున్నాయని అసవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం లో కుక్కలను పట్టేవారికి ఫోన్ చేస్తే, కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ నిర్వహించామని సమాధానం ఇస్తున్నారని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ నిర్వహించినట్లయితే ఘననీయంగా కుక్కలా సంఖ్య ఎలా పెరిగిందని ప్రశ్నించారు. ఈ మధ్య మాధ్యామాల్లో రోజు చూస్తున్నాం, కుక్కలు కృరంగా పాఠశాల ల కు వెళ్తున్న చిన్నారులపై, ఏదైనా షాప్ కు వెళ్లి వస్తున్నా క్రమంలో దాడిచేసి చంపటం నిత్యం చూస్తూనే ఉన్నాం. కావున కుక్కలను నియాంత్రించాలని, వారు వినతి పత్రం ద్వారా కోరారు. మనిషిని మనిషి చంపితే శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయని, కుక్కల దాడిలో మనిషి మరణిస్తే ప్రభుత్వం 50,00,000/-ఎక్స్ గ్రేషియా చెల్లించే విధంగా చట్టాలను తేవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఏదైనా ఫలితం ఐఎసిఈతోనే సాధ్యం : చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ఐఎసిఈ సంస్థ విజయకేతనం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాన్వేషణలో ఉన్న విద్యార్థులకు ఐఎసిఈ సంస్థ దిక్సూచిగా నిలుస్తుంది అని, పరిక్ష ఏదైనా ఫలితం ఐఎసిఈ తోనే సాధ్యం అని సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఐఎసిఈ సంస్థల విజయోత్సవ శ్రీ సత్యసాయి మండపంలో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...పరీక్ష ఏదైనా ఫలితం ఐఎసిఇ తోనే సాధ్యమని మా విద్యార్థులు నిరూపించారని అని అన్నారు..,ఉద్యోగ సాధనలో విద్యార్థులు వేసే ప్రతి అడుగులో చివరి వరకు సంస్థ తోడుగా ఉంటూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్రాంచ్ లు అమీర్ పేట,కే పి హెచ్ బీ విద్యార్థులు సాధించిన పలు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతో సంతోషాన్నించిందని, ఐఎసిఈ కి రెండు తెలుగు రాష్ట్రాలలో 9 బ్రాంచ్ లు ఉన్నాయని, వేలాదిమంది విద్యార్థులు ప్రతి సంవత్సరము శిక్షణ పొందుతూ పలు ఉద్యోగలు సాధిస్తున్నారని అని అన్నారు. రానున్న రోజుల్లోనూ రైల్వే, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్, వంటి రంగాలలో వేలాది ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయని విద్యార్థులు శిక్షణ పొంది ఈ ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు.పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన మా పిల్లలు ఈ వేదికగా తల్లిదండ్రులను సత్కరించడము ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ,కొద్దిపాటి ఫీజులతోనే జాబ్ వచ్చేంతవరకు శిక్షణ ఇవ్వడం అన్నది ఐ ఎ సి ఈ కె సాధ్యమని కొనియాడారు.ఉన్నత ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు చైర్మన్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బచ్చు రాజా ఆధ్వర్యంలో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్స్ వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బచ్చు రాజా బండి రమేష్ ను శాలువాతో సత్కరించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆహార ప్యాకెట్లను పంపిణి చేశారు. బచ్చు రాజా మాట్లాడుతూ జననేత బండి రమేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని పదవులను అధిరోహించాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను అందరికి అందేవిదంగా కృషి చెయ్యాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, మైకల్, అరవింద్, ప్రసాద్, రాజు గౌడ్, మహేష్ గౌడ్, సునీల్, బచ్చు చందు, నాగరాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరితంగా గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీని బదనాం చేస్తున్నారు

## భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ఆవేదన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గచ్చిబౌలి కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ భూములపై గంద రగోళాన్ని సృష్టించి, నిష్పక్షపాతంగా పనిచేస్తున్న తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని భాగ్యనగర్ టీఎన్జీవో ( గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాదు అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ కార్యదర్శి మల్లారెడ్డి ,ఉపాధ్యక్షులు రాజేష్, ట్రెజరర్ శ్రీనివాసులతో కలిసి ఆయన మాట్లాడారు.. నాలుగు వేల మంది ఉద్యోగుల ప్రయోజనం కోసం తాము పోరాడుతున్నామని అన్నారు. 2008లో శేరిలింగంపల్లి మండలం, గోపన్నపల్లిలోని సర్వేనెంబర్ 36 ,37లలో 159 ఎకరాల స్థలాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఇండ్ల కోసం కేటాయించిందని అన్నారు. కానీ 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూములను స్వాధీనపరుచుకునే ప్రయత్నం చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు న్యాయం జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. అవినీతికి పాల్పడి, హౌసింగ్ సొసైటీ నుండి సస్పెండ్ అయిన వారు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని ఉద్యోగులకు హౌసింగ్ సొసైటీ భూములను అందజేయాలని కోరారు. సొసైటీలో అవినీతికి పాల్పడిన పాండురంగారావుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాలుగా సొసైటీ సభ్యుల శ్రేయస్సును పరిగణలోకి తీసుకొని వారికి ప్లాట్లు లభించే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. బైలా ప్రకారమే సొసైటీ వ్యవహారాలను నడుపు తున్నాము తప్ప ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. సొసైటీ సభ్యులలో లేనిపోని అపోహలను కల్పించి ప్రస్తుత కమిటీపై బురద జల్లాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అభిప్రాయ బేధాలు ఉంటే జనరల్ బాడీ మీటింగ్ లలో తెలు సుకోవాలి తప్ప వేదికలపై ఇష్టారీతిన ప్రవర్తిం చవద్దని వెల్లడించారు. ఈ ప్రభుత్వ హయాంలో సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాలు లభించే విధంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమా వేశంలో సొసైటీ సభ్యులు ప్రభాకర్, శ్రీనివాస్, సంధ్య ,అమర జ్యోతి, నాయక్, రజిత పాల్గొన్నారు.

# రియాజ్‌కు అభినందన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డాక్టర్ రియాజ్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కు నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్న కొక్కుల దేవేందర్ అధ్యక్షులు, సోమశివయ్య ప్రధాన కార్యదర్శి,దాచేపల్లి బుచ్చయ్య కోశాధికారి, ఆడం షఫీ సెక్రెటరీ మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన గ్రంథాలయ పెన్షనర్లు, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం.

# స్వచ్ఛంద సంస్థ పేరుతో అక్రమ దందా

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : స్వచ్ఛంద సంస్థ పేరు నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్... చేస్తున్న పని కష్టపడి డబ్బులు సంపాదించే వారిని లక్ష్యంగా చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ మోరల్ పోలీసింగ్ చేయడం. సమాజంలో గౌరవ మర్యాదలతో బ్రతికే వారిని భయాందోళనకు గురిచేయడం పరిపాటిగా మారింది. ఇటువంటి అసాంఘిక శక్తులను ప్రక్షాళన చేయవలసిన అవసరాన్ని మనకు ఇది గుర్తు చేస్తుంది. ఇటీవల గచ్చిబౌలికి చెందిన మహేశ్వర్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేరుతో ఉన్న సంస్థ తమకు సంబంధం లేని వ్యవహారాలలో తల దూర్చి మహేశ్వర్ రెడ్డి అక్రమంగా రూ.400 కోట్లు, 400 ఎకరాల భూమి, 11 విల్లాల రూపంలో అక్రమాస్తులు కూడా గట్టారని ఆరోపణలు చేస్తున్నారని బాధితుడు మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనపై నిరాధారమైన నిందలు వేస్తూ వ్యక్తిగతంగా మానసికంగా దాడి చేస్తున్న నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ కు చెందిన ప్రశాంత్ విజయరాఘవన్ లపై చర్య తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రశాంత్, విజయ రాఘవన్ ల నుండి తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వెలిబుచ్చారు. అక్రమ ఆస్తులతోపాటు నేరచరిత్ర కూడా కలిగి ఉన్నానని తప్పుడు ఆరోపణలతో తన పరువు మర్యాదలకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల క్రితం తనపై నమోదు చేయబడిన 11 కేసుల నుండి తాను నిర్దోషిగా బయటపడ్డారని, నాపై మోపబడిన నేరాలు రుజువు చేయలేనందున కోర్టులే నిర్దోషిగా ప్రకటించాయి. కానీ స్వచ్ఛంద సంస్థ ముసుగులో ప్రశాంత్ విజయ రాఘవన్ లు సమాజం ముందు తనను ముద్దాయిల నిలబెడుతున్నారని పోలీసులకు న్యాయవ్యవస్థకు మించిన అధికారాలు ఆ సంస్థకు ఎవరు బదలాయించారని మహేశ్వర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గత 20 సంవత్సరాలుగా శంషాబాద్ మహేశ్వరం ప్రాంతాల్లో చిన్నా సన్నకారు రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని చిన్న చిన్న వెంచర్లతో బ్రతుకుతెరువు కోసం వ్యాపారం చేస్తున్నానని తెలియజేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లలో తనపై ఎటువంటి ఫిర్యాదులు లేవని మహేశ్వర్ రెడ్డి వివరించారు. కాబట్టి నా వ్యక్తిగత జీవితంపై మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ వార్తలు రాయిస్తున్న విజయ రాఘవన్ ప్రశాంత్ లపై రూ.10 కోట్లు పరువు నష్టం దావా వేసి క్రిమినల్ కేస్ కూడా పెట్టనున్నట్లు తెలిపారు. మరో వివాదం కూడా తనకు తలనొప్పిగా మారిందని మహేశ్వర్ రెడ్డి వివరించారు. ఐదు సంవత్సరాల క్రితం ఐదు ఎకరాల 20 గుంటల భూమిని సువర్ణభూమి డెవలపర్స్ కు కేవలం కోటిన్నర రూపాయలకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా ఒప్పందం చేసుకున్నామని సకాలంలో డబ్బు చెల్లించని కారణంగా అగ్రిమెంట్ ఆఫ్ సేల్ రద్దు చేసుకుని, తిరిగి వారికి చెల్లించవలసిన డబ్బుకు వేరే వెంచర్లో వేరే ప్లాట్స్ రిజిస్టర్ చేసి సెటిల్ చేసుకున్నామని అన్నారు. దీంతో సువర్ణభూమి వారికి తనకు మధ్య ఎటువంటి లావాదేవీలు లేవని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సువర్ణభూమి ఎండి శ్రీధర్ తాను స్టాండింగ్ ఎం ఓ యు రాసుకున్నట్లు సంతకం వేలిముద్రలతో సహా వేసి క్లియరెన్స్ ఇచ్చారు. అయితే అక్రమంగా క్యాన్సిల్ అయిన అగ్రిమెంట్ ఆఫ్ సేల్ జిరాక్స్ ను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసు వేసినందుకు సువర్ణభూమి ఎండి శ్రీధర్ మీద రాజేంద్రనగర్ కోర్టులో క్రిమినల్ కేసు వేసినట్లు మీడియాకు వివరించారు. ఇటువంటిదే మరో వ్యవహారం ఈ ఎస్ ఆర్ ప్రాజెక్ట్స్ సురేందర్ రెడ్డి, కోళ్ల దుర్గాప్రసాద్ లతోనూ ఏర్పడినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సుభన్పూర్ ల్యాండ్ మార్కెటింగ్కు ఇవ్వమని పీఎస్ఆర్ ప్రాజెక్ట్స్ కోరగా తాను సువర్ణభూమి సంస్థతో రద్దయిన ఒరిజినల్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ రాసుకున్న ఎం ఓ యు అలాగే సుభాన్ పూర్ ల్యాండ్ లింక్ డాక్యుమెంట్స్ అన్నీ వాళ్ళకి ఇచ్చాను, అనంతరం వాళ్లు ఇతరుల లీగల్ ఒపీనియన్ తీసుకొని కొత్త అగ్రిమెంట్ రాసుకోవడం జరిగింది. సంస్థ పై నమ్మకంతో కేవలం రూ.50 లక్షల రూపాయలతో అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేశానని తెలిపారు. ఇప్పటికే కొంత డబ్బు చెల్లించినప్పటికీ ఇంకా రూ. 18 కోట్లు బకాయి ఉన్నట్లు తెలియజేశారు. తను ఇప్పుడు వరకు చేసిందంతా చట్టబద్ధమైన వ్యాపారమైన అని అందులో ఎటువంటి లోసుగులు లేవని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాలు న్యాయవ్యవస్థ పోలీస్ వారు రియల్ ఎస్టేట్ రంగంలో జరుగుతున్న అన్యాయాలను అదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సిల్క్ ఆఫ్ ఇండియా ఎగ్జిబిషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్: బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యం లో, సిల్క్ ఆఫ్ ఇండియా బై క్లాసిక్ మిసెస్ ఇండియా రత్న మెహెరా అధికారిక పోస్టర్ను ఆర్గనైజర్ సోమనాథ్, అభిజిత్ మరియు మోడల్స్తో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు తదుపరి ఫ్యాషన్ వాక్ తో ఆకట్టుకున్నారు మోడళ్లు. కళాకారులు, చేనేత కార్మికులు మరియు వర్ధమాన కళాకారుల నుండి తాజా సేకరణలను ప్రదర్శిస్తున్నట్లు ప్రకటించడం ఆనందంగా ఉంది. ప్రతిభ, ఫ్యాషన్, సృజనాత్మకత మరియు స్ఫూర్తిని మరచిపోలేని వాగ్దానం. ఈ ఆవిష్కరణ సిల్వాన్ డ్రైవ్ ఇన్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీ హిల్స్ లో జరిగింది. ఈరోజు సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ పోస్టర్ లాంచ్లో పాల్గొనడం చాలా గౌరవం మరియు ఆనందంగా ఉంది. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన మరియు విశిష్టమైన చరిత్ర ఉంది, మన సాంస్కృతిక ఫాబ్రిక్లో చేనేత నేత ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం మరియు అంకితభావాన్ని చెబుతుంది. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనం. రత్న మెహెరా అన్నారు. బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యం లో ఎగ్జిబిషన్ నిర్వహించే సిల్క్ ఆఫ్ ఇండియా, ఈ ప్రాంతంలోని 50+ మాస్టర్ వీవర్స్ నుండి చేతితో నేసిన వస్త్రాలు మరియు సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఎగ్జిబిషన్ శ్రీ సత్య నిగమాగమం, శ్రీనగర్ కాలనీలో జూలై 19 నుండి జూలై 25 వరకు చేనేత చేనేత కార్మికుల సుసంపన్నమైన వారసత్వం మరియు క్లిష్టమైన హస్తకళను తెలియజేస్తూ నిర్వహించబడుతుంది అని సోమనాథ్ అన్నారు. మా ప్రతిభావంతులైన నేత కార్మికులను ప్రోత్సహించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఈ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాల అందం మరియు ప్రాముఖ్యతను అభినందించడానికి మరియు వారి వారసత్వం కొనసాగుతుందని నిర్ధారించుకోవడానికి సమాజానికి ఒక అవకాశం. అన్నారు అభిజిత్. బనారసి చీర, భాగల్పూరి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.

## పునరుత్పాదక శక్తిని పెంపొందించడానికి ఫెలిక్స్ ఇండస్ట్రీస్తో శ్రేష్ఠ ఫిన్వెస్ట్ లిమిటెడ్ తాజా ఒప్పందంపై సంతకం

Srestha Finvest Limited

**సోమాజిగూడ/మేజర్ న్యూస్:** ఫైనాన్షియల్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న శ్రేష్ఠ ఫిన్వెస్ట్ లిమిటెడ్, శ్రేష్ఠ ఫిన్వెస్ట్ లిమిటెడ్ (శ్రేష్ఠ) మరియు ఫెలిక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఫెలిక్స్) మధ్య ఇప్పటికే ఉన్న వ్యాపార ఏర్పాటుకు కొనసాగింపుగా మరోసారి సంతకం చేయడం ద్వారా చేతులు కలిపినట్లు ప్రకటించింది. పునరుత్పాదక ఇంధనం మరియు సుస్థిరత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన ఒక సౌకర్య ఒప్పందం, పునరుత్పాదక శక్తి మరియు సుస్థిర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని స్వచ్ఛమైన నీటికి సంబంధించిన ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి శ్రేష్టలో మరింత విస్తరిస్తుంది. ఈ తాజా ఒప్పందం ద్వారా, పునరుత్పాదక శక్తి, స్వచ్ఛమైన నీరు మరియు నీటి రీసైకిల్ సంబంధిత ప్రాజెక్ట్ కోసం ఆర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్తో ఫెలిక్స్ సేకరించిన ఆర్డర్ కోసం ప్లాంట్ ఇన్స్టాలేషన్ యొక్క మూలధన పని కోసం ఫెలిక్స్ దాదాపు రూ. రెండు దశల్లో మొత్తం 50 మిలియన్ల నిధులు. పునరుత్పాదక ఇంధనం మరియు నీటి విభాగంలో విభిన్నమైన వారికి మరింత బలమైన ఆర్థిక సహాయాన్ని అందించే లక్ష్యంతో, సుస్థిరతను పెంపొందించడం మరియు గ్రీన్ ఎన్విరాన్మెంట్ మరియు స్థిరమైన ప్రాజెక్టుల వైపు గణనీయమైన కదలికను గుర్తించడం కోసం ఈ ఏర్పాటు ఫెలిక్స్కు ఆర్థిక సహాయాన్ని బలోపేతం చేస్తుంది. పునరుత్పాదక ఇంధనం మరియు సుస్థిరత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఫెసిలిటీ అగ్రిమెంట్పై సంతకం చేయడం ద్వారా ఫెలిక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఫెలిక్స్)తో చేతులు కలిపినట్లు కంపెనీ ముందుగా ప్రకటించింది. ఈ ఒప్పందంపై సంతకం సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పునరుత్పాదక ఇంధనం మరియు స్వచ్ఛమైన నీటి సంబంధిత ప్రాజెక్టులలో రుణాలు ఇవ్వడానికి శ్రేష్టకు మార్గం సుగమం చేస్తుంది. ఈ ఒప్పందం ద్వారా, ఫెలిక్స్ వారి పునరుత్పాదక శక్తి, స్వచ్ఛమైన నీరు మరియు నీటి రీసైకిల్ సంబంధిత ప్రాజెక్టుల కోసం నిధులను పొందేందుకు మంచి స్థానంలో ఉంది. ఫెసిలిటీ ఒప్పందం పునరుత్పాదక శక్తి మరియు స్థిరత్వ సంబంధిత ప్రాజెక్టులకు మద్దతును పెంపొందించే లక్ష్యంతో వివిధ నిబంధనలను కలిగి ఉంటుంది. శ్రేష్ఠ నిధులు రూ. తదుపరి 1-2 సంవత్సరాలలో పై మిషన్ను లక్ష్యంగా చేసుకోవడానికి 250 మిలియన్లు మరియు కొత్త సాంకేతిక రంగాలలో దాని పాదముద్రను విస్తరించింది.

## ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వండి

శివారు కాలనీల తాగునీటి సమస్యలు పరిష్కరించండి

ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు విన్నవించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని అందుకనుగుణంగా జిహెచ్ఎంసి అధికారులు సహకరించాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. నగర శివారు ప్రాంతమైన బిఎన్రెడ్డినగర్ డివిజన్లో ప్రజలకు కావాల్సిన సదుపాయలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను తామే స్వయంగా పరిష్కరించుకుంటున్నామని ప్రధాన సమస్యలైన తాగునీరు,డ్రైనేజీసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్పోరేటర్ వివరించారు. సోమవారం హయత్నగర్ సర్కిల్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కార్పోరేటర్ పాల్గొని బిఎన్రెడ్డినగర్ డివిజన్లోని కాలనీల సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన వాపోయారు. పలు కాలనీలలో మంచినీటి పైప్ లైన్, భూగర్భ డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## దేవాలయ భూములను కాపాడాలని ప్రజాదర్బార్లో కలెక్టర్కు వినతి



కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్టలోని 348/1 శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను విచ్చలవిడిగా కబ్జా కబ్జాచేస్తున్నారని ఐఎన్టియుసి సభ్యులు సోమవారం ప్రజా దర్బార్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమిని రక్షించి జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీకి విద్యుత్తు ఉపకేంద్రానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, ఐఎన్టియుసి నాయకులు ఏం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజపాలనలో కూడా నిర్బంధాలు.. ముందస్తు అరెస్టులా : నగేష్



కొంపల్లి మేజర్ న్యూస్ : గత పది సంవత్సరాల పాలనలో ఎలాగైతే నిరసనలు తెలిపే స్వేచ్ఛను హరిస్తూ నిర్బంధాలు అరెస్టుల చేశారో అదేవిధంగా ప్రజపాలనలో కూడా నిర్బంధాలు అరెస్టుల పర్వం కొనసాగుతోందని, నియంతపాలన అంతమొందించి ప్రజలకు ప్రజాపాలన అందిస్తామని అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ అన్నారు. సోమవారం నిరుద్యోగ సమస్యలపై సెక్రటేరియేట్ ముట్టడి కారణంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ ని పోలీసులు అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తెస్తాం అన్న ముఖ్యమంత్రి నిరసనలు తెలిపే స్వేచ్ఛను కాలరాస్తూ నిజంగానే ఇందిరమ్మ (ఎమర్జెన్సీ) కాలాన్ని అనుసరిస్తున్నారని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని, లేని పక్షంలో కేసీఆర్ గతే పడుతుందని హెచ్చరించారు.

# మధ్యాహ్న భోజన పథకంలో వంటా-వార్పు మాకే సొంతం

- స్వచ్ఛంద సంస్థ అక్షయపాత్రకు అంటగడితే ఊరుకునేది లేదు
- 23 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మమ్మల్ని గుర్తించండి
- ప్రభుత్వ తీరు మారకుంటే మరో ఉద్యమం తప్పదు
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు, ఇవ్వద్దని హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్టు మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో హయత్ నగర్ విజయవాడ జాతి హైవే అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపట్టారు. దీక్ష సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ పథకాన్ని తీసుకొచ్చినప్పుడు, వంట చేసే వాళ్ళకి ఎటువంటి బడ్జెట్ లేకుండా జీతం లేకుండా, స్కూల్ పిల్లలకి వండి పెట్టాలని అన్నప్పుడు గ్రామాలలో డ్వాక్రా గ్రూపుల నుండి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎటువంటి లాభాన్ని ఆశించకుండా వండి పెడతామని ఒప్పుకొని దాదాపు 23 సంవత్సరాలుగా వంట చేసి పెడుతున్న వీరిని ఇప్పటి ప్రభుత్వం వీరిని తొలగించి స్వచ్ఛంద సంస్థల అక్షయపాత్రకి ఇవ్వాలని కుట్ర చేస్తా ఉంది, కార్మికులు కాకుండా స్వచ్ఛంద సంస్థలకు ఇస్తే ఊరుకునేలేదని, ఎంతటికైనా తెగించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవనీత, మంజుల, స్వరూప, లక్ష్మమ్మ, రమాదేవి రంగమ్మ నిర్మలమ్మ రాజమణి, రాములమ్మ వెంకటమ్మ, మంగమ్మ వనజ పాల్గొన్నారు.

# డా. రియాజ్‌కు అభినందన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్టేట్ సెంట్రల్ లైబ్రరీ అఫ్జల్ గంజిలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషద్ చైర్మన్ గా డాక్టర్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, తెలంగాణ గ్రంథాలయ సంస్థ అవుట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు గౌరవ అద్యక్షులు సుగ్రీవ, అద్యక్షులు శ్రీకాంత్, ఆంజనేయులు, శివకుమారి, స్వర్ణలత, అనిత, సరస్వతి, విజయలక్ష్మి, వీణ మరి కొందరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రియాజ్ సార్ గారిని ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్వాల్ ఉప కమిషనర్‌కు ప్రజావాణిలో భాగంగా పలు అంశాలపై పిర్యాదుల వెల్లువ

## పారిశుద్ధ్యం, కుక్కలబెడద,, మౌలిక వసతులపై చర్యలకు విజ్ఞప్తి

ఆల్వాల్, మేజర్ న్యూస్, : ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా పలు అంశాలపై భారతీయ జనతా పార్టీ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ప్రతినిధులు పిర్యాదులను ఆయన ముందుంచారు. ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీ లలో మౌలిక వసతులైన, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, ఏరులై పారుతున్న ముర్గునీరు,నీరు నిలవవుండే గుంటల్లో మురుగునిరు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని, మురుగు నీటి కాలవల్లో వ్యర్థాలను తొలగించక పోవడం వల్ల కూడా దోమలు వృద్ధి చెంది, మలేరియా, డెంగ్యు , టైఫాయిడ్, వంటి ప్రమాధాకర వ్యాధ్దుల పడే ప్రమాదం ఉందని సమస్యేలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని,133 దివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఉపకమిషనర్ కు పిర్యాదు చేశారు. అలాగే కుక్కలా బేడదను నివారించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. తుర్కపల్లి బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయాలని, లక్ష్మమ్మ కాలనీ, ద్యూటీ డ్రాఫ్ కాలనీ లో



అంతర్గత రోడ్లను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అజయ్ రెడ్డి, దండుగుల వెంకటేష్,,నిమ్మ కృష్ణా రెడ్డి,శేఖర్, మాచర్ల శ్రీనివాస్,రాజిరెడ్డి, వినయ్, శంకర్, ఉదయ్, ప్రకాష్, గోపి, ప్రదీప్, కరుణశ్రీ, సుజాత, అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరసన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మెగా డీఎస్సీ మరియు గ్రూప్ -2,గ్రూప్ -3 పోస్టులు పెంచి, పరీక్షలు వాయిదా వేయాలని సచివాలయము ముట్టడిలొ భాగంగా సోమవారం ఉదయం అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీసు స్టేషన్ కి తరలించిన పోలీసులు. ఈ సంఘటన పై సురేష్ నిరసన తెలిపారు.

# 'సింగిడి' వేడుకలు: విశ్వకర్మ డీఆర్‌కే





ముషీరాబాద్/ రవీం ద్రభారతి,మేజర్‌న్యూస్ : సింగిడి కల్చరల్ ఆర్గనై జేషన్, తెలంగాణభాషా సాం స్కృతిక శాఖ సౌజన్యంతో నృత్యాంగణ -సాంస్కృతిక వేడుక రవీంద్రభారతిలో సోమవారం నిర్వహించారు. డా. ఇంద్రాణి సుగుమార్ మలేషియా, పాయెల్ మజుందర్ మండల్ బెంగుళూరు, ఇనాక్షి మండల్ చే నృత్యప్రదర్శన విశేషంగా అలరించింది. అంజన రాజపక్ష శ్రీలంక సంస్మరణలో అవార్డులను ప్రదానం చేసారు. పురస్కారగ్రహీతలు వీరే-డా. కే. ఎన్. రాజేశ్వరి శ్రీధర్ కూచిపూడి, జీ. కళ్యాణి కూచిపూడి,ఎన్. శ్రీలక్ష్మి, ఎం. అభినయతో పాటు స్నేహాంజలి డ్యాన్స్‌జోన్ విశాఖ వారికి ఈ పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. మంత్రి క్రిష్ణారావు డా. మామిడి హరిక్రిష్ణ, డా. మందా జగన్నాథం ప్రొ. టి. గౌరీశంకర్,వీ. సుబ్రహ్మణ్యం,సత్యం మాస్టర్ అతిథులుగా హాజరయ్యారు. సింగిడి వ్యవస్థాపకలు విశ్వకర్మ డీఆర్‌కే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రజా ప్రతినిధులను గౌరవించే సంప్రదాయం రేవంత్ రెడ్డి నేర్చుకోవాలి

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అని వ్యవస్థలు అస్తవ్యస్థం అయ్యాయి
- రాజకీయాలే ఎజెండగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు
- ప్రోటో కాల్ పాటించలేదు అంటూ నేలపై కూర్చొని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిరసన



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ప్రొటొ కాల్ పాటించకుండా ప్రజలచే ఎన్నుకున్న ఎమ్మెల్యేలను అగౌరపరుస్తున్నారని, ప్రజా ప్రతినిధులను గౌరవించే సంప్రదాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే పురం డివిజన్లోని ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణలో ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలు -2024 దేవాలయాల చెక్కుల పంపిణీ కార్యక్రమంకు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఇరు పార్టీ నాయకులు ఒకసారి గా స్టేజి వద్దకు వచ్చేసరికి ఘర్షణ వాతావరణ తలెత్తి ప్రోటోకాల్ సమస్యతో ఇరు పార్టీ నాయకులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో అధికారుల తీరుకు నిరసనగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా లబ్ధిదారులు మాత్రమే లోపలికి అనుమతిస్తారని పోలీసులు చెప్పడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ లేని వ్యక్తులను వేదికపై ఆహ్వానించవద్దని అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి కార్యక్రమం వద్దనే బైట యించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే తో పాటు ఓడిపోయిన అభ్యర్థి కూడా స్టేజ్ మీద ఉన్నారంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొడంగల్ లో ఓడిపోయిన అభ్యర్థిని కూడా తీసుకువచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఒక చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రజలకదాల్సినవి పథకాలు సామరస్యంగా ఇవ్వాలని, ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారన్నారు. బోనాల ఉత్సవాలకు నిధులు ఇవ్వాలని శ్రీకారం చుట్టిందే కెసిఆర్ అని అన్నారు. 60,000 ఓట్లతో తనపై ఓడిపోయిన కిచెన్న గారి లక్ష్మారెడ్డిని స్టేజిపై తీసుకువచ్చి ప్రభుత్వ కార్యక్రమాల్లో కూర్చోబెట్టడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్టే అని అన్నారు. ఓడిపోయిన వారిపై ప్రేమ ఉంటే వారి పార్టీ కార్యక్రమాల్లో వాడి నెత్తిపై కూర్చోబెట్టుకొని ఊరేగొచ్చ వచ్చని అన్నారు. ప్రభుత్వం మాదే అనిఇష్టం వచ్చినట్టు వ్యవరిస్తే ప్రజలు తిరగబడతారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ ల పంపిణీ కార్యక్రమం ఆప్పుడు మీ ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను కూడా అభ్యర్థితో తులం బంగారం పంపిస్తే హర్షించే వారిని తెలిపారు. గతం లో చెక్కుల పంపిణీలో ఇన్చార్జి వ్యవస్థ లేదని గుర్తు చేశారు. రాష్ట్ర మొత్తంలో ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లిన ప్రోటోకాల్ సమస్య తల ఎత్తుతుందని, ఈ విషయంలో స్పీకర్ కలగజేసుకొని సమస్య ను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పాలన లో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యానని విమర్శించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు వేణు గోపాల్ మాట్లాడుతూ స్వయం గా ఎమ్మెల్యే తో మాట్లాడి స్టేజ్ పై న కూర్చోవాలి అని చెప్పిన ఏమి బాధ ఉందో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్టేజ్ పై కూర్చో లేదు అని అన్నారు. ఈ నిరసన లోనే మహేశ్వరం నియోజకవర్గము మంజూరు అయిన 34 చెక్ లను మాజీ ఎమ్మెల్యే కీచెన్న గారి లక్ష్మారెడ్డి,బడంగ్ పేట్ మేయర్ పారిజాత, చల్లా నరసింహ రెడ్డి,, టి పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, దేవాదాయశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రతినిధులతో కలిసి పలు ఆలయ కమిటీలకు చెక్కులను పంపిణీ చేసి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం బి అర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సాజిద్, బేర బాలకిషన్, మహేందర్ యాదవ్, బండి మధు సుధన్ రావు , కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గురుపూజోత్సవం....



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఫ్యూచర్‌టీచర్ అకాడమీ డైరెక్టర్ నృత్యగురువు ఎస్ఎమ్‌టీ రేవతి ప్రసాద్ శిష్యబృందం నృత్యప్రదర్శన చేసారు. బాలలు వీరే-సమీక్ష,రియా, జ్ఞాపిక, అక్షర,యషిక, ప్రింద, శ్రేష్ట, అక్షత,ఆర్య, ఆరాధ్య, అభినయ, తనిషా,దివిజ,అనిక, ఇర్రాలు బహుమతులు అందుకున్నారు. సృజన ఆర్ట్ క్రియేషన్స్ గురుపూజా వేడుకలు నిర్వహించారు.

## అలేఖ్య పుంజాలకు అభినందన



తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన అలేఖ్యాపుంజాలను రవీంద్రభారతిలో ఛైర్మెన్ కార్యాలయంలో ఆత్మీయంగా సత్కరించారు జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దు : కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నిర్మాణ పనుల నాణ్యతలో ఎక్కడ రాజీ పడొద్దని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ కు సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి డీ.పోచంపల్లి 6వ వార్డులోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహాయ సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ స్థానిక కౌన్సిలర్ బొంగునూరి రమాదేవి తో కలిసి ప్రారంభించారు. ఎం అనంతరం వారు వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

★బీఆర్ఎస్ నాయకులు వేణు గౌడ్ ను పరామర్శించిన శంభీపూర్ కృష్ణ

అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న డి.పోచంపల్లి బీఆర్ఎస్ నాయకులు వేణు గౌడ్ మాతృమూర్తిని వారి నివాసమునకు వెళ్లి శంభీపూర్ కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య, యోగాక్షేమ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నాయకులు వెను గౌడ్, దుండిగల్ మున్సిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొక్కండ శ్రీధర్, రాజు, గణేష్, మహేష్, మల్లేష్, క్రిష్ణ, శివ, సందీప్ యాదవ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ అధికారులతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టెలీ కాన్ఫరెన్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరబాద్ నగరంలో నిన్న రాత్ర కురిసిన భారీ వర్షం నేపథ్యంలో.. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ జీహెచ్ఎంసీ, ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై ఆరా తీశారు. వివరాల్ని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని సూచించారు. అక్కడి పరిస్థితుల్ని చక్కదిద్దాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని చెప్పారు. అందుకోసం ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# అమ్మవారి దేవాలయాల నిర్వాహకులకు బోనాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబోనాల ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఏత్తున నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా రూ.20కోట్ల నిధులను మంజూరు చేయడంతో,అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇట్టి నిధులను దేవాదాయ శాఖ తరపున అమ్మవారి దేవాలయాల నిర్వాహకులకు తగినంత మేరకు బోనాల ఉత్సవాల పూజల నిర్వహణకోసం చెక్కులను స్థానిక ఏమ్మెల్యేల చేతులమీదుగా దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే సోమవారం విజయనగర్‌కాలనీలోని హనుమాన్ టెంపుల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గంలోని అమ్మవారి దేవాలయాలకు మొత్తం 75 చెక్కులు మంజూరుకాగా,వాటిలో 45 ఆలయ కమిటీ నిర్వాహకులకు చెక్కులు పంపిణీ చేయగా, 30 చెక్కులు మిగిలిపోయావని,చెక్కులు తీసుకోలేని ఆలయ నిర్వాహకులు దేవాదాయ శాఖ కార్యాలయానికివచ్చి తీసుకోవచ్చని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్ చేతులమీదుగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ పర్యవేక్షణలో ఆలయ కమిటీ



నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,దేవాదాయ శాఖ హైదరాబాద్ జిల్లా డివిజన్-2 ఇన్‌స్పెక్టర్ బి. సురేఖతోపాటు పలువురు మండల సిబ్బంది,ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పథకం సాధించిన విద్యార్థులు..



కాప్రా ,మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయిలో జరిగిన తైక్వాండో పోటీల్లో చర్లపల్లి సిల్వర్ ఓకు బంగ్లాకు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పాల్గొని కాంస్య పథకం సాధించి ప్రతిభ కనబరిచారు. అండర్ 24 కేజీ లెవెల్ లో బబ్బూరి ఆదిత్య, అశ్వత్ వర్మ అంబటి, అండర్ 50 కేజీ లెవెల్ లో బబ్బూరి లక్ష్మి ప్రసన్న, మానస వర్మ అంబటికాంస్య పథకాలు సాధించారు. అనంతరం వారికి పథకాలతో పాటుగా ప్రశంశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బబ్బూరి బాలరాజ్ గౌడ్ దంపతులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## సైదాబాద్ డివిజన్‌లో పర్యటించిన మలక్‌పేట ఎమ్మెల్యే..



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మలక్పేట్ నియోజకవర్గం పరిధిలోని సైదాబాద్ డివిజన్ లోని శంకేశ్వర్ బజార్ లైన్ లో మురికి నీటి సమస్యను స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బాలాల దృష్టికి తీసుకపోగా. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ తో పాటు డిజీఎం, మేనేజర్ లతో కలిసి మురికినీటి సమస్యను సందర్శించి పరిశీలించారు .తిరిగి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కావు అరుణ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్ నగర్ డివిజన్లో పర్యటించిన యాకుత్ పురా ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని సంతోష్ నగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ముజాఫర్ తో కలిసి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ డివిజన్లో పర్యటించారు.డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించి ప్రజలతో పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనీ నూతన కమిటీ సభ్యలకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 7వ డివిజన్ 191 ఎన్టీఆర్ నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నూతన కార్యవర్గ సభ్యులు డిప్యూటీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి డిప్యూటీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ అలకుంట్ల మంజునాథ్, ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నీలం లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, కొండబాబు, యంజాల బాలాజీ, రామ బ్రహ్మ చారీ, కర్రి రాజు, కెళ్ళా లోకేశ్వర రావు,191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ (కిట్టు), జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, పూర్ణ, పాల్గొన్నారు.

# వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. సోమవారం ఆమె అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్గాంధీ నగర్లో కార్పొరేటర్, మేడ్చల్జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ కలిసి పర్యటించారు. రాజీవ్గాంధీ నగర్ నాలా పక్కన ఉన్నటువంటి ఇళ్లలోకి గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి సున్నం చెరువు దిగువగా ఉన్నటువంటి నాలా అధిక ప్రవాహానికి ఇళ్లలోకి నీరు రావడంతో కార్పొరేటర్ నాలా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వర్షా కాలం కాబట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆగస్టు 15నాటికి పంట రుణాలను మాఫీ చేస్తాం

▶▶ పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం ▶▶ టిజీఎస్డిసిఎల్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డి ▶▶ రైతులకు సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : మంత్రి ఉత్తమ్







తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 లోగా రైతులకు రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను, మాఫీ చేస్తుందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా టీపీసీసీ కిషన్ సెల్ ప్రెసిడెంట్ ఎస్.అన్వేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫాలో పంట రుణాలను మాఫీ చేసేందుకు కట్టుబడి ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దీని వల్ల లక్షలాది మంది రైతులు తమ ఆదాయాన్ని ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. పంట రుణాల మాఫీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఆగస్టు 15 లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. రైతుల ఆర్థిక సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని నీటి పారుదల శాఖ మంత్రి స్పష్టం చేశారు.

2023 డిసెంబర్‌లో అధికారం చేపట్టిన వెంటనే రైతు భరోసా పథకాన్ని ప్రారంభించామని, ఇది రైతులందరికీ ఏడాదికి ఎకరాకు రూ.15,000 పెట్టుబడి మద్దతునిస్తుందని పేర్కొన్నారు. ఆయకట్టును పెంచేందుకు కనీస పెట్టుబడితో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

గత బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్, పేరుమార్చి ప్రజాధనాన్ని వృథా చేశారని, వాటి వల్ల రైతులకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి లక్ష ఎకరాలకు కూడా నీరందించలేకపోయిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాన్ని సృష్టించే బదులు ఆచరణాత్మక పరిష్కారాలు మరియు స్పష్టమైన ఫలితాలపై దృష్టి సారిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. అన్వేష్‌రెడ్డి నియామకంపై అభినందనలు తెలిపిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పటిష్టమైన సంస్థగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .గత బీఆర్ఎస్ హయాంలో నకిలీ విత్తనాల వ్యాప్తి ని నియంత్రించలేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.కాంగ్రెస్ హయాంలో నకిలీ విత్తనాలు,ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు.అంతేకాకుండా, రైతుల నుండి అన్ని ఉత్పత్తులను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని, ఎంఎస్‌పి కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా మధ్యవర్తులు వ్యాపారుల ను హెచ్చరిస్తున్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ జనాభాలో దాదాపు 70% మంది వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని,వ్యవసాయ కార్యకలాపాలను యాంత్రీకరించడంతో పాటు, వ్యవసాయ దిగుబడిని మెరుగుపరచడానికి, పెంచడానికి సాంకేతికత, కృత్రిమ మేధస్సును ఉపయోగించాలని మంత్రి సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిసౌకర్యాలు అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.పంట రుణాల మాఫీ సహా పలు కీలక అంశాలపై రానున్న అసెంబ్లీ సమావేశంలో చర్చిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

## 15వ మాన్సూన్ రెగట్టా పోటీలు ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్ : 15వ మాన్సూన్ రెగట్టా 2024 టోర్నమెంట్ హైదరాబాద్లోని హుస్సేన్ సాగర్లో సోమవారం ఘనంగా మొదలైంది. తొలి రోజు మేఘావృతఎత వాతావరణం లో పోటీలు జరిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హుస్సేన్ సాగర్ జలాలు పరిశుభ్రంగా కనిపించినా.. మారుతున్న గాలులతో చాలా మంది సెయిలర్లు కాస్త కఠిన సవాల్ ఎదుర్కొన్నారు. అండర్-16 ఆప్టిమిస్ట్ క్లాస్లో తమిళనాడుకు చెందిన శ్రేయా కృఎష్ణ ఒక రేసులో విజయం,మరో రేసులో రెండో స్థానంతో ఆధిపత్యం చెలాయించింది. తెలంగాణకు చెందిన గోవర్ధన్ పల్లారా ఒక విజయం, మరో రెండో స్థానం తో ఆమెకు గట్టి పోటీ ఇచ్చాడు. ఈ ఇద్దరూ చెరో మూడు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. టాప్ సీడ్గా బరిలోకి దిగిన దీక్షిత ఒక రేసులో మూడో స్థానం,మరో రేసులో తీవ్ర నిరాశ తో ఓవరాల్గా11వ స్థానానికి పడిపోయింది. టీఎస్సీ మైసూర్కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ సెయిలర్ బన్నీ బొంగూర్ మూడో స్థానం లో నిలిచాడు. ఐఎల్సీఏ4 అండర్18 క్లాస్లో మధ్యప్రదేశ్కు చెందిన సోమ్యా సింగ్ మొత్తం మూడు రేసులను గెలుచుకుని టాప్ ఫామ్లో ఉంది. ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్ రెండో స్థానంలో నిలిచింది.

ఐఎల్సీఏ 4 బాలుర విభాగంలో ఏకలవ్య బాథమ్ తొలి రోజును గెలుపొందగా, టీఎస్సీ మైసూర్కు చెందిన కృఎష్ణ దివాకర్ ఒక విజయంత రెండో స్థానంలో ఉన్నాడు.

అండర్-18 ఇంటర్నేషనల్ 420 మిక్స్డ క్లాస్లో మధ్యప్రదేశ్కు చెందిన దివ్యాన్షి మిశ్రా అనిరాజ్ స్థానిక జంట తనుజా కామేశ్వర్ వైష్ణవి వీరవంశం ను ఓడించి అగ్రస్థానంలో నిలిచారు.

అండర్ 18 29యిఆర్ స్కిఫ్లో ఐఎన్ఎస్ మండోవి ఎన్బీఎస్సీ గోవాకు చెందిన మల్లేష్ గాధం, కార్తీక్ కొరోళ్ల ముందంజలో ఉన్నారు. ఈ మాన్సూన్ రెగట్టాలో మేము 6 ఫ్లీట్స్ ప్రయాణించాం. ఇది సాధారణ 3 ఫ్లీట్ల కంటే భారీ మెరుగుదల. ఇంటర్నేషనల్ రేస్ ఆఫీసర్ శ్రీకాంత్ చతుర్వేది ఆధ్వర్యంలోని సంస్థ ఆరంభం నుంచి నిరంతరం దీన్ని పర్యవేక్షిస్తోంది అని తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుహేమ్ షేక్ అన్నారు.

1వ రోజు తర్వాత పాయింట్ల సంఖ్య,

అండర్ 16 ఆప్టిమిస్ట్ క్లాస్ శ్రేయ కృఎష్ణ (ఆర్ఎంఐసీ) తమిళనాడు 3, గోవర్ధన్ పల్లార(టీఎస్సీ) తెలంగాణ 3,బొంగుర్ బన్నీ (టీఎస్సీ) కర్ణాటక 10,

అండర్ 18 29యిఆర్ స్కిఫ్ డబుల్స్

మల్లేష్ గాధం కార్తీక్ కొర్రోళ్ల ఎన్బీఎస్సీ గోవా 5

నిఖిల్ మాండవ్కర్ సత్యం ఝా ఎన్బీఎస్సీ గోవా 7, అజయ్ యాదవ్ ఆదిరాజ్ యాదవ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 7,

అండర్ 18 అంతర్జాతీయ 420 మిక్స్డ డబుల్స్

దివ్యాన్షి మిశ్రా అనిరాజ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 5,

వైష్ణవి వీరవంశం శ్రవణ్ కత్రావత్ 8,

తనుజా కామేశ్వర్ గణేష్ పీర్కట్ల 8,

అండర్ 18 ఐఎల్సీఏ 4 సింగిల్ హ్యాండర్ బాలికలు: సోమ్య సింగ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 3, అలియా సబ్రీన్ ఓవైఏ ఒరిస్సా 6,

మహి వర్మ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 11,

అండర్ 18 ఐఎల్సీఏ 4 సింగిల్ హ్యాండర్ బాలురు: ఏకలవ్య బాతం ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 10, కృఎష్ణ దివాకర్ టీఎస్సీ మైసూర్ 10, అజయ్ గజ్జి ఎన్బీఎస్సీ గోవా 14,

# ఐవిఎఫ్‌లో తోడుగా.. ఫెర్టీ 9

▶▶ జన్యు సమస్యలున్న దంపతులకు సంతానం కల్పించిన ఫెర్టీ 9.. ▶▶ ఐసీఎస్ఐ విధానంలో సంతానోత్పత్తి చేసిన ఫెర్టీ 9

హైదరాబాద్,మేజర్ న్యూస్ : సంతాన లేమి ఇప్పుడు ఇదో పెద్ద సమస్య గా మారుతున్న జీవన శైలి, చాలా మందిలో సంతానోత్పత్తి సమస్యలను తీసుకోస్తోంది. దీంతో చాలా మంది తల్లులు మాతృఎత్వానికి నోచుకో వట్లేదు.అయితే.. ఇదంతా ఒకప్పుడు. ఇప్పుడు పరిస్థితులు మారాయి.అత్యాధునిక టెక్నాలజీలు అందుబాటు లోకి వచ్చాక సంతానోత్పత్తి సమస్యలు క్షణాల్లో తీరిపోతున్నాయి. వైద్య రంగంలో టెక్నాలజీని వినియోగించుకోవడంలో ఫెర్టీ 9 సంతాన సాఫల్య కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుంది. అత్యాధునిక వైద్య సదుపాయాలతో సంతానాన్ని పొందిన ఓ జంట అపూర్వ అనుభవాన్ని తెలుసుకుందాం. 34 ఏళ్ల మహేష్ (పేరు మార్చాం), 30 ఏళ్ల సునీత (పేరు మార్చాం)కు కొన్నేళ్ల క్రితం పెళ్లైంది. పెళ్లయి ఏళ్లు గడుస్తున్నా వీరికి పిల్లలు వుట్టలేదు. ఏళ్లు గడుస్తున్నా సునీత గర్భం దాల్చకపోవడంతో దంపతులిద్దరిలో బాధ, ఒత్తిడి, భయం, ఆందోళన వంటివి పెరిగిపోయాయి. అప్పటికే ఎన్నో ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేకుండా పోయింది .ఆ సమయంలోనే ఆత్మీయుల సలహాతో దంపతులిద్దరూ ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ని సందర్శించారు. అక్కడికి వెళ్లగానే వైద్యులు తొలుత వారి మానసిక స్థితిని, వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.దంపతులిద్దరికి రక్త, మూత్ర ,వీర్య తదితర పరీక్షలు జరిపారు. అయితే సునీత మెడికల్ రిపోర్టులు సాధారణంగానే ఉన్నా ..మహేశ్ వీర్యంలో సమస్యను గుర్తించారు. ఆయన వీర్యంలో ఒలిగోజోస్పెర్మియా(స్పెర్మ్ కౌంట్ తక్కువ)తోపాటు వీర్య కణాల కదలికలు చాలా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. మహేశ్ వీర్యాన్ని మరిన్ని పరీక్షలకు పంపగా..వై క్రోమోజోమ్ మైక్రోడెలిషన్ ఉన్నట్లు గుర్తించారు. అందువల్లే దంపతులకు పిల్లలు వుట్టట్లేదని వైద్యులు గుర్తించారు.

చికిత్సకు సిద్ధం.. ఫెర్టీ 9 వైద్యులపై సంపూర్ణ విశ్వాసంతో మహేశ్ చికిత్సకు సిద్ధమయ్యారు. ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లోని ఆండ్రాలజిస్ట్ డా.ఎస్ శశాంత్ ఆధ్వర్యంలో మహేశ్కు చికిత్స ప్రారంభించారు. తొలుత మహేశ్ జీవన శైలిలో చాలా మార్పులు తెచ్చారు.మంచి ఆహారం తినడం,వ్యాయామం చేయడం, ఒత్తిడి తగ్గించుకోవడం, ప్రశాంతంగా నిద్ర పోవడం..ఇలాంటివన్నీ మహేశ్ అలవరుచు కున్నారు. ఐసిఎస్ఐ (ఇంట్రా-సైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్) టెక్నిక్ ప్రకారం తొలుత లైవ్ స్మెర్మ్ను ప్రయోగశాలలో నిల్వ ఉంచిన అండాల్లోకి ఇంజెక్ట్ చేస్తారు. ఇదే సమయంలో మహేశ్ హార్మోన్ స్థాయిలు, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడానికి అతనికి మందులు కూడా ఇచ్చారు.ఇలా చేసినా.. మహేశ్ వీర్య కణాల సంఖ్య తక్కువగానే ఉంది. దీంతో వైద్యులు టెస్టిక్యులర్ స్పెర్మ్ ఆస్పిరేషన్ చేయాలని నిర్ణయించారు. ఈ విధానంలో బాధితుడి వృఎషణాల నుంచి నేరుగా స్పెర్మ్ తీసి.. ఆయన భార్య నుంచి సేకరించిన అండాశయం లోకి వదిలారు. ఈ పద్ధతిలో మహేశ్ వీర్య కణాలు ఫలదీకరణ జరిగాయి. ఫలదీకరణ చెందిన రెండు ఆరోగ్యకరమైన బ్లాస్టోసిస్ట్ పిండాలను సునీత గర్భాశయంలోకి పంపారు. మిగిలిన పిండాలను భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరిచారు. పిండం బదిలీ అయిన దాదాపు 2 వారాల తరువాత సునీత ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకుంది. వారి కల సాకారమైంది. టెస్ట్ సానుకూల ఫలితాన్నిచ్చింది. ఇక ఆ దంపతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. 9 నెలల గర్భధారణ తరువాత వారి ఇంట్లో బిడ్డ జన్మించింది. ఇదంతా సాంకేతికతతో సాధ్యమైన అద్భుత ఫలితం. నపుంసకత్వంతో బాధపడే జంటలకు ముందస్తు రోగనిర్ధారణ, చికిత్స ఎంత అవసరమో ఈ ఘటనలో మనం అర్థం చేసుకోవచ్చు. ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ఆండ్రాలజిస్ట్ డాక్టర్. ఎస్. శశాంత్ మాట్లాడుతూ.. ఐసిఎస్ఐ విధానం తీవ్రమైన నపుంసక సవాళ్లను అధిగమించడం లో సహాయపడుతుంది. మాతృఎత్వం కోసం ఎదురుచూసే వారికి తోడ్పాటు అందించడం మా ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఫెర్టీ 9లో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్యులు ఎలాంటి సమస్యకైనా పరిష్కారం చూపుతారని శశాంక్ స్పష్టం చేశారు.

## వినియోగదారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తాం

### - నేషనల్ కన్స్యూమర్స్ రైట్స్ కమిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినియోగదారుల హక్కుల సాధన కోసం కృఎషి చేస్తామని నేషనల్ కన్స్యూమర్స్ రైట్స్ కమిషన్ తెలిపింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమిషన్ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ వనపర్తి జిల్లా చైర్మన్ గా నియమితులైన మౌనికాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ గోపి గౌడ్ లు మాట్లాడుతూ... వినియోగదారులు తమ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటుచేసి ప్రతి ఒక్క గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ నాయకులు తిరుపతయ్య, శివరాములు, రమేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీ వేంకేశ్వరస్వామికి ఆలయం శ్రీనగర్ కాలనీలో

# బోనాల చెక్కుల పంపిణీ చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జూబిలీహిల్స్ నియోజకవర్గ ఇన్చార్జి అజార్ఉద్దీన్, కార్పొరేటర్లు సీ ఎన్ రెడ్డి, సంగీత యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆషాఢ మాస బోనాలు పండుగ ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతం లో కంటే ఎక్కువ నిధులు కేటాయించింది. గత ప్రభుత్వం 15 కోట్లు మంజూరు చేస్తే మన ప్రభుత్వం 20 కోట్లు మంజూరు చేసింది. చెక్కులను ఆయ దేవాలయ కమిటీ లకు అందించాలని సూచించారు. జూబిలీ హీల్స్ నియోజికవర్గం లో మొత్తం 82 గుడిలకి గాను 39,77,600/- మంజూరు చేయడం చాలా సంతోషం. పోయిన సారి కన్నా ఈ సంవత్సరం 3,61,600/- అదనం గా ఇచ్చారు. అంటే గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రతి ఒక్క గుడికి 10 శాతం అదనం గా ఇచ్చారు. అలయాల దగ్గర ఎటు వంటి సమస్యలు ఉన్న అన్నీ శాఖల అధికారుల సమన్వయం తో పూర్తి చేస్కోవాల్సింది గా కోరుతున్నాము అని తెలిపారు.

## అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

**– బిఆర్ఎస్ కార్పొరేటర్ రాసూరి సునీత**





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మెట్టుగూడ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృఎద్ధి పనుల్లో జిహెచ్ఎంసీ అధికారులు ప్రోటోకాల్ పాటించదంలేదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీతా ఆరోపించారు.బోనాల ఉత్సావాల్లో భాగంగా మెట్టుగూడ ఆలుగడ్డ బావి సమీపంలోని ముత్యాలమ్మ – ఎల్లమ్మ ఆలయ అభివృఎద్ధి పనులకు రూ.3 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే స్థానిక ప్రజాప్రతినిధినైన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహంతో ఆలయ మరమ్మత్తు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారని... అందుకోసం అధికారులు సహకరిస్తున్నారని ఆమె అన్నారు.. విషయం తెలిసిన వెంటనే ముత్యాలమ్మ ఆలయం వద్దకు సంబంధిత అధికారులను పిలిపించి స్థానిక కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వకుండా ఎలా పనులను ప్రారంభిస్తారని అధికారుల తీరుపై ఆమె మండి పడ్డారు.అదేవిధంగా ప్రోటోకాల్ పాటించ కుండా అధికారులు అవలంబిస్తున్న తీరుపై జిహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి ఫిర్యాదు చేశారు . అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రోటోకాల్ పాటించేలా చూడాలని జోనల్ కమిషనర్ ని ఆమె కోరారు .బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్న సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడలేదని... కాంగ్రెస్ నేతలు ప్రజల ద్వారా ఎన్నుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు గౌరవాన్ని ఇవ్వకుండా వ్యవహరించడం సరికాదన్నారు.

## ఘనంగా కోఆప్సన్ సభ్యులు మహ్మద్ ఫారూక్ జన్మదినం



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కోఆప్సన్ సభ్యులు మహ్మద్ ఫారూక్ పుట్టినరోజు వేడుకలు ఘణంగా నిర్వహించారు. సోమవారం మల్కారంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థుల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆయన కార్యలయంలో నిర్వహించిన వేడుకలకు ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, మైనార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువలు కప్పి గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఫారుఖ్ బాయ్ పుట్టిన రోజు సందర్బంగా పేదలకు అన్నదానం చేశారు. ఈవేడుకల్లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్, కాంగ్రెస్ నాయకులు కల్లెపల్లి సదానంద్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, అరకల అనీల్ కుమార్, గజ్వేల్ శంకర్, కొత్తకొండ వేణు, అభిమానులు పాల్గోని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆషాఢ మాస బోనాల పండుగ చెక్కుల పంపిణీ



కాప్రా ,మేజర్ న్యూస్..కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం డివిజన్లోని ఆలయాలకు బోనాల పండుగ సందర్భంగా ఇచ్చే కానుకను చెక్కుల రూపంలో ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చేతుల మీదుగా చర్లపల్లి డివిజన్ లోని వివిధ ఆలయాలకు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం నిధులు పెంచడం వలన ఆయా గుడిలో ఏర్పాట్లని మరింత ఏర్పాటు చేసుకునే అవకాశం కలిగిందన్నారు అదేవిధంగా బోనం సమర్పించే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో భాగ్యలక్ష్మి, ఎమ్మార్వో సుచరిత , వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శ్రీవాణి ,చేతన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల పండుగను జరుపుకోవాలి

**బోనాల పండుగ చెక్కులను అందించిన ఎమ్ఎల్ఏ మర్రి.**





ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృఎతీ సాంప్ర దాయాలు ఉట్టిపడేలా ఆశాడ మాస బోనాల పండుగను వైభవోపేతం గా నిర్వహించాలని అమ్మవారి ఆలయ నిర్వాహకులకు మల్కాజ్గిరి ఎమ్. ఎల్. ఏ., మర్రి రాజ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు 134, డివిజన్ కార్పొటర్ చింతల విజయ శాంతి తో కలసి చెక్కులను సోమావారం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బోనాలు అని, అందరికి తెలిసేలా ఆశాడ మాసం బోనాల పండుగను ప్రతి యేటా ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తున్నదని, పండుగను శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సవాలా మధ్య జరుపుకోవాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. నాయకులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**– తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎత్తరి మారయ్య, ప్రభాకర్ లు మాట్లాడుతూ.. వడ్డెర కులస్తులు వెనుకబడిన తరగతులకు చెందిన కాయ కష్టం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కష్టజీవులని అన్నారు. అలాగే తమ జాతి వారు కష్టం చేస్తూ మరణించిన ఏడల ప్రమాద బీమా కింద 25 లక్షల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వం ఇచ్చిన ఎకరా భూమి, ఒక కోటి రూపాయలను ఐదు ఎకరాలకు పెంచుతూ భవన నిర్మాణం కోసం ఐదు కోట్ల రూపాయలను కేటాయించాలని అన్నారు. అట్టి భవనానికి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు గండయ్య, శివరాత్రి వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

### దేవాదాయ శాఖ హైదరాబాద్ జిల్లా డివిజన్–2 ఇన్స్పెక్టర్ బి. సురేఖను సత్కరించిన ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ శర్మ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్బంగా గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయానికి విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదరాబాద్ జిల్లా దేవాదాయ శాఖ డివిజన్–2 ఇన్స్పెక్టర్ బి. సురేఖను మర్యాద పూర్వకంగా హనుమాన్ దేవాలయం కార్య నిర్వాహణాధికారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేకంగా బి. సురేఖను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మూసారాంబాగ్ డివిజన్లోని ఈస్ట్ ప్రశాంత్ నగర్ కాలనీలో సోమవారం ఐదు లక్షల వ్యయంతో సిసి రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు బోనాల పండుగ లోపు సిసి రోడ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ఇన్స్పెక్టర్ సత్తిరెడ్డి, సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, సంతోష్, సాయి యాదవ్, ఉమేష్, దినేష్, వెంకన్న, మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ న్యూ వాసవి శివానగర్ కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం వారాహిమాతకి నవరాత్రి ముగింపు ఉత్సవంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అశోక్ గుప్తా కార్పొరేటర్ ని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ పూజా కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్లోని వివిధ కాలనీల మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.

# మొక్కలు పెంచితేనే ఆహ్లాదకరమైన ప్రకృతి సాధ్యం

## మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మొక్కలు పెంచితేనే ఆహ్లాదకరమైన ప్రకృతి సాధ్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 75వ వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా జవహర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి వారు మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి రెండు మొక్కలు దత్తత తీసుకుని నాటి పెంచాలన్నారు. పర్యవరణ పరిరక్షణకు వృక్షాలు దోహదపడతాయని తెలిపారు.



ఈకార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్‌రె డ్డి, ప్రధానోపాధ్యయులు ఎఅమోద్దీన్, కార్పోరేటర్లు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గండి రాంచందర్, జమాల్‌పూర్ నవీన్‌కుమార్, నాయకులు శ్రీనాధ్, ఆశవర్కర్లు, మహిళలు తదితరులు పాల్గోనా

# లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిల ఆదేశాల మేరకు రాయదుర్గం సమీపంలోని జి. నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో సోమవారం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు ఏడ్యుకేషన్ లోన్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు ఏడ్యుకేషన్ లోన్‌ను ఏలా పొందాలి....అందుకు ఏ ఏ పత్రాలను సమర్పించాలి అనే దానిపై విద్యార్థులకు ప్రత్యేకంగా తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రొ. డా. బి. వేంకటేశులు,లీడ్ బ్యాంకు మేనేజర్ సుబ్రమణ్యం, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారి సుబ్బారావుల చేతులమీదుగా ఇద్దరు విద్యార్థులకు రుణ మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ అండ్ హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్లు సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ మాట్లాడుతూ జి.ఓ నెం. 10 ని రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పెన్షన్ పెంచుతూ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జి.ఓ ఇవ్వాలని, హెల్పర్ల కు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలి. 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ కు, హెల్పర్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని వినతిలో కోరారు.మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, విషయాన్నీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హామీలు అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి కవిత,సిఐటియు జిల్లా నాయకులు సి శోభన్, శేర్లింగంపల్లి సిఐటి కార్యదర్శి కొంగరి కృష్ణ , టీచర్లు సువర్ణ, ప్రవీణ, జనప్రియ, లక్ష్మి, ప్రవీణ, లక్ష్మీకాంతం, కావేరి, సురేఖ, పవిత్ర, సునీత ,రూపా, శ్రీలత, రాణి, టీచర్లు పాల్గొన్నారు.

# దోమలు పెరిగితే ప్రాణాంతక జ్వరాలు వ్యాపిస్తాయి

## - దోమల పెరుగుదలపై జిహెచ్‌ఎంసి అవగాహన కార్యక్రమాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు దోమల వల్ల వచ్చే ప్రాణాంతక జ్వరాలు డెంగు ,మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ ల పై జిహెచ్‌ఎంసి సిబ్బంది అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో ని దివ్య జ్యోతి పాఠశాలలో ఏఎంఓహెచ్ డా. హేమలత సూచన మేరకు మలేరియా సిబ్బంది, సానిటరీ సిబ్బంది పిల్లలకు దోమలపై అవగాహన కల్పించారు. పూల కుండీలు, నీరు నిలిచే ప్రాంతా లలో దోమలు గుడ్లు పెడతాయని చెప్పారు. ఈ గుడ్ల నుంచి దోమలు బయటకు వచ్చి మనుషులను కుట్టినప్పుడు ప్రాణాంతక జ్వరాలు సంభవించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇండ్లలో ఖాళీ ప్రదేశాలలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు వారు సమాధానాలు చెప్పారు. ప్రతి ఇంటిలో జిహెచ్‌ఎంసి వారు అందించే దోమల మందులు పిచికారి చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఉద్యోగులు సోమయ్య ,శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# అంబర్‌పేట్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో వర్షా కాలంలో రాబోయే వ్యాధులు -వాటి నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅంబర్‌పేట్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్‌స్వామి ఆదేశాలమేరకు రాబోవు వర్షా కాలంలో వచ్చే వ్యాధులు -వాటి నివారణపై జిల్లా మలేరియా అధికారి నిరంజన్, బల్దియా ఏంటామాలజీ విభాగానికి చెందిన రాఘవేందర్,శ్రీనివాస్,ఇతర బల్దియా సిబ్బందిద్వారా పోలీసులకు తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్య,డి.ఎస్. మదన్‌మోహన్,కె.వి. విజయ్‌కుమార్,పోలీసులు ట్రైనింగ్ కళాశాల అధికారులు,శిక్షణ పొందుతున్న 780 మంది పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం నిరంజన్ మాట్లాడుతూ వర్షా కాలంలో ఆరోగ్యంపట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు,ఈ కాలంలో దోమల బెడద అధికంగా ఉంటుందని, నీరు నిలిచిన చోట దోమలు మరింత వృద్ధి చెందుతాయన్నారు. దోమలవల్ల మలేరియా,డెంగ్యూవంటి వ్యాధులు ప్రబలుతాయని,డెంగ్యూ అనేది ఈడిస్ అనే దోమ కుట్టినప్పుడు వస్తోందని, దీంతో తీవ్ర జ్వరం,తలనొప్పి,శరీరంలో ఏర్రటి దద్దుర్లు,కీళ్లు కండరాల నొప్పులు ఇవన్నికూడా డెంగ్యూ వ్యాధి లక్షణాలన్నారు. ఈ లక్షణాలు రెండు లేదా మూడు రోజులకంటే ఏక్కువగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని,లేదంటే పరిస్థితి మరింత దిగజారిపోతుందన్నారు. డెంగ్యూ వైరస్‌ను చెక్ పెట్టేందుకు ఇమ్యూనిటీ పెంచుకోవడం చాలా అవసరమని, సమతుల్య ఆహారంతోపాటు పోషకాలు,మినరల్స్,విటమిన్లు పుష్కలంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం ఎంతో మంచిదన్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై అసత్య ప్రచారం ... న్యాయవాది ప్రతాప్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: కొందరు వ్యక్తులు కావాలనే రాజకీయ దురుద్దేశంతోనే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని న్యాయవాది ప్రతాప్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాప్రా భూములకు ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ప్రేమ్ సాగర్ రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేని కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ తరహా ఆరోపణలకు దిగుతున్నారని చెప్పారు. వివాదాస్పద భూమికి సమీపంలో ప్రేమ సాగర రావుకు ఒక్క గజం కూడా స్థలం లేదని స్పష్టం చేశారు. ఓ ప్రజా ప్రతినిధి ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తున్న వారిని నిలువరించాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు.

# చెరువుల ఆక్రమణపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నేత ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జిహెచ్‌ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీస్ నందు సోమవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో చెరువుల ఆక్రమణపై ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ గాజులరామారంకి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎంసి పరిధిలో పది చెరువులు లింగం చెరువు, చిన్న బంధం చెరువు, పంతులు చెరువు, మహబూబ్ కుంట, పెద్ద చెరువు, బంధం కుంట, చింతల్ చెరువు, మధ్యలో చెరువు, కాలమానకుంట, వడ్ల వాణికుంటలో ఎఫ్టిఎల్ /బఫర్ జోన్ ఆక్రమణలు, అక్రమ జరుగుతూన్న ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల, చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు నామ మాత్రమే అని, ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్తులు కాపాడాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ను కోరారు. అదేవిధంగా తక్షణమే నాళాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, నాలాల పూడికతీయుట పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొల్ల కృష్ణ, అరుణ్ రావు, ముఖేష్, కుమార్ గౌడ్, ప్రవీణ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం. రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతో కలిసి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్‌కు చైర్మన్‌గా మెట్టు సాయికుమార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి నియమించినందుకుగాను సోమవారం మెట్టు సాయికుమార్ ప్రత్యేకంగా కుటుంబ సమేతంగా సి.ఎం. రేవంత్‌రెడ్డినికల్సి ఆయనను ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా చేపను అందజే శారు. అనంతరం మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాల,మత్స్యకార పక్షపాతి చరిత్ర లో మిగిలిపోతారని,క్రమ శిక్షణగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి ఏకంగా పెద్ద నాయకులను తయారు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. తనను తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్‌కు చైర్మన్‌గా నియమించినందుకు తాను సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను కోరుకోవడంవల్లనే, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను తీర్చుతుందన్నారు.